# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 344 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 16 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-







## అన్న క్యాంటీన్ల సంబరం... విరాళాల అంబరం!



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలోని కూటమి ప్రభుత్వం గురువారం(ఆగస్టు 15) నుంచి ప్రారంభిస్తున్న అన్న క్యాంటీన్లకు ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తోంది. పేదలకు మూడు పూటలా కడుపు నింపాలన్న ఉద్దేశంతో 2014-19 మధ్య 230 క్యాంటీన్లతో అమలైన ఈ కార్యక్ర మం.. పేదలకు రూ.5కే కడుపు నింపింది. రాష్ట్రంలోని పలురద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్ల ద్వారా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందించారు. అయితే.. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వీటిని నిలిపి వేసింది. తర్వాత కాలంలో మరింత వన్నెలతో తిరిగి తెరుస్తామని అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించినా

మిగతా 2లో..

## రాహుల్‌కు ఎర్రకోటలో తీవ్ర అవమానం



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమంలో లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో కేంద్రం వ్యవహరించిన తీరుపై విమర్శలు వచ్చాయి. ఎర్ర కోట వద్ద వేడుకలకు హాజరైన రాహుల్ గాంధీకి తన ప్రోటోకాల్‌ను పట్టించుకోకుండా కేంద్రం ఎక్కడో వెనుక సీటు కేటాయించింది. వాస్తవానికి ప్రధాని తర్వాత కేంద్ర కేబినెట్ మంత్రి హోదా కలిగిన రాహుల్ గాంధీని మంత్రులతో సమానంగా సీటు కేటాయించాల్సి ఉండగా.. రెండో వరుసలో ఇచ్చారు. రాహుల్ గాంధీకి రెండో వరుసలో సీటు కేటాయించడంతో

మిగతా 2లో..

## రాజకీయ తెరపైకి వైఎస్ భారతి ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

వైఎస్ భారతి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ కోడలు, తాజా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి. ఆమె గురించి ఇపుడు ఆసక్తికరమైన చర్చ ఒకటి సాగుతోంది. వైసీపీ ఈసారి ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలు అయిన క్రమంలో వైసీపీలో ఏ రకమైన కొత్త కళ కనిపించడం లేదు. దాంతో వైసీపీలో జగన్ తరువాత బలమైన నేతను తీసుకుని రావాలని ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా ప్రచారం అయితే సాగుతోంది. వైఎస్ జగన్ ఒక్కరే పార్టీని లీడ్ చేయలేకపోతున్నారు. ఆయనకు తోడు నీడగా ఉండడంతో పాటు జనంలో మరో కొత్త ఆకర్షణగా ఉండాల్సిన నేత కోసం సాగుతున్న అన్వేషణ కాస్తా భారతి వద్ద ఆగింది అని అంటున్నారు. నిజానికి వైసీపీ ఓటమి పాలు అయిన తరువాత మొదట వైఎస్ విజయమ్మను మళ్ళీ పార్టీలోకి తీసుకుని వస్తారని అనుకున్నారు. అయితే వైఎస్ విజయమ్మ గత

మిగతా 2లో..



# మా తుఝే సలాం!

జిల్లాలో వైభవంగా

78వ స్వాతంత్ర్య వేడుకలు

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని

ప్రతిబింబించేలా ప్రదర్శనలు

ఆకట్టుకున్న కళారూపాలు

సేవకులమై ప్రజల కన్నీరు తుడుస్తాం

బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి

*జిల్లా వ్యాప్తంగా తిరంగా పండుగ వైభవంగా జరిగింది. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని రేకెత్తించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తేజపరిచాయి. దేశభక్తిని పెంపొందించేలా కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పోలీసు కవాతు ప్రతిఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని రగిలించింది. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో చిన్నారుల ప్రదర్శనలు ఆనాటి వీరుల త్యాగాలను చాటి చెప్పాయి. ఈ వేడుకను చూసిన జనం జాతీయ పతాకాన్ని రెపరెపలాడిస్తూ దేశభక్తిని ప్రదర్శించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఈ స్ఫూర్తివంతమైన దృశ్యాలు ఆవిష్కృతమ య్యాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో.. పార్టీ ఆఫీసుల్లో విద్యా సంస్థల్లో... ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి.*

మిగతా 2లో..

### ఎర్రకోటపై ప్రధాని మోదీ 11వ సారి

## జాతీయ పతాకావిష్కరణ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11వ సారి దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు. అంతకు ముందు ఆయన రాజ్‌ఘాట్‌లో నివాళు లర్పించి ఎర్రకోటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్ర్యమానికి కేంద్ర మంతులు, ఎంపీలు, సైనికాధికారులు, పలువురు సెలబ్రిటీలు తదితరులు హాజరయ్యారు. 78వ స్వాతంత్ర్య

మిగతా 2లో..

### కూతురుతో పవర్‌స్టార్

## పవన్‌కళ్యాణ్ సెల్ఫీ



**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాలో మొదటిసారిగా పంద్రాగస్టు పండుగ వేడుకలో పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జెండా ఆవిష్కరిం చారు. కాకినాడలోని పోలీస్ పరెడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జెండా ఆవి ష్కరణ వేడుకకు ఆయన కూతురు ఆద్యతో కలిసి వచ్చారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతా కాన్ని ఎగురవేశారు. ఆ తర్వాత డీప్యూటీ సీఎం పోలీసుల

మిగతా 2లో..

## అగ్ని మ్యాన్ కన్నుమూత



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

అగ్ని క్షిపణుల రూపకర్తగా గుర్తింపు పొందిన ప్రముఖ డీఆర్డీఓ శాస్త్రవేత్త డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ (84) కన్నుమూశారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో తుది శ్వాస విడిచారు. భారత దీర్ఘశ్రేణి బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమంలో

మిగతా 2లో..

## నెతన్యా ట్రంప్ మంతనాలు ?!



**వాషింగ్టన్ :** నెతన్యాహూ.. కొన్ని నెలలుగా ప్రపంచ వ్యాప్తంగా వినిపిస్తున్న పేరు ఇది. హమాస్ తీవ్ర వాదుల పీచమణ చందే నిద్రపోనంటూ అల్టిమేటం జారీ చేయడంతోపాటు దూకుడుగా వ్యవహరిస్తున్న

మిగతా 2లో..

## ఉద్రిక్తతల వేళ ఉక్రెయిన్‌కు మోదీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దాదాపు పదేళ్ల కాలంలో ప్రధాని మోదీ 70కి పైగా దేశాల్లో పర్యటించారు. చరిత్రలో భారత ప్రధానులెవరూ వెళ్లినట్లుగా కనిపించని మంగోలియాకూ వెళ్లారు. అయితే, వీటన్నిటిలోకి వివాదాస్పదమైన పర్యటన మాత్రం గత నెలలో

మిగతా 2లో..

### ఆరోగ్య శ్రీ బకాయిలు

## ఎందుకివ్వలేదు



### జగన్‌కు షర్మిల సూటి ప్రశ్న

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో వివాదంగా మారిన ఆరోగ్య శ్రీ పథకం నిధుల విడుదల అంశం.. రాజకీయ దుమారానికి దారి తీసింది. తమకు ప్రభుత్వం నుంచి అందాల్సిన బకాయిలు పేరుకుపోయాయని, దీంతో తాము పేదలకు సేవలు అందించడం కష్టసాధ్యంగా మారిందని పేర్కొంటూ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు తాజాగా బహిరంగ లేఖ రాశాయి. దీనిలో పలు ఆరోపణలు చేశాయి. గత ఏడాది సెప్టెంబరు వరకు బాగానే ఉన్నప్పటికీ.. తర్వాత తమకు ఇవ్వాల్సిన బకాయిలను విడుదల చేయకుండా నాన్చుడు ధోరణి ప్రదర్శించారని దీంతో తమ పరిస్థితి దారుణంగా తయారైందని పేర్కొన్నాయి. ముఖ్యంగా గత 2023 సెప్టెంబరు నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.2500 కోట్ల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. వీటిలోనూ ఏప్రిల్ మాసానికి రూ.1750 కోట్ల వరకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. దీనిలో రూ.500 కోట్లు

మిగతా 2లో..

## లోకేశ్ ఫారిన్ టూర్ రచ్చ రచ్చ!



**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడ్డా వైసీపీ, టీడీపీ మధ్య వార్ నడుస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో వైసీపీ వర్సెస్ నారా లోకేశ్ అన్నట్టు పరిస్థితి ఉందని చర్చ జరుగుతోంది. ఒకరి పోస్టులకు మరొకరు కౌంటర్లు ఇస్తున్నారు. తాజాగా నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ సోషల్ మీడియాలో ఒక పోస్టు చేసింది. 'హే లోకేశ్.. జూలై 30, 31, ఆగస్టు 1, 2, 3, 4, 5 తేదీల్లో నువ్వు దేశం విడిచి ఎక్కడికి వెళ్లావు? ఎవరితో చెప్పకుండా, ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఏ దేశం వెళ్లావు? విదేశాల్లో

మిగతా 2లో..

## నల్లేరులా దూసుకువస్తున్న నల్లారి !

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత జగన్ కి మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి మధ్య రాజకీయ యుద్ధం ఉమ్మడి ఏపీలో జరిగిన సంగతి తెలిసిందే. జగన్ కాంగ్రెస్ పార్టీని వీడి పోవడానికి ఒక రకంగా నల్లారి కారణం అని చెబుతారు. రోశయ్య సీఎం గా ఉన్నా జగన్ ఎలాగోలా సర్దుకున్నారు. కానీ పదకొండు నెలలకే రోశయ్యను పక్కన పెట్టించేలా నల్లారి వారు ఢిల్లీ స్థాయిలో వేసిన వ్యూహాలు పారడంతో పెద్దాయన మాజీ సీఎం అయ్యారు. నల్లారి హ్యాపీగా సీఎం పీఠం అధిరోహించారు. నల్లారి అలా మూడేళ్ళకు పైగా ఉమ్మడి ఏపీని ఏలిన సీఎంగా చివరి సీఎంగా

మిగతా 2లో..



### వైసీపీ రాజకీయ జాతకాన్ని

## మార్చనున్న బొత్స ?



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**

రాజకీయాల్లో ఎపుడూ అవకాశాలదే పై చేయి. అవే ఎవరిని అయినా ముందుకు నడిపిస్తాయి. వాటిని బట్టే రాజకీయ నేతల ఆలోచనలు మారిపోతూంటాయి. రక్త సంబంధీకులు సైతం పరస్ప రం ఎదురు నిలిచి కత్తులు దూసుకునే రాజకీయ కాలం ఇది. అందువల్ల ఎవరినీ నమ్మాల్సిన పని అయితే లేదు. ఇదిలా ఉండగా ఉత్తరాంధ్రాలో దిగ్గజ నేత, సీనియర్ మోస్ట్ లీడర్, బీసీల ప్రతినిధిగా ఉన్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా నెగ్గారు. ఆయన సక్సెస్ ఫుల్ గా శాసనమండలిలో అడుగుపెడుతున్నారు. ఆయనను ఈ ఎన్నికల్లో వైసీపీ అధినేత ఎంపిక చేయడం వ్యూహాత్మకం. అక్కడ అధినేత జగన్ రాజకీయ చాతుర్యం బయటపడింది. నిజానికి బొత్స వంటి సీనియర్ ఒక ఎమ్మెల్సీ

మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## అన్న క్యాంటీన్ల సంబరం

అది కార్యరూపం దాల్చలేదు. ఇక, తాజా ఎన్నికల్లో చంద్రబాబు.. తాము తిరిగి అధికారంలోకి వస్తే.. అన్న క్యాంటీన్లు తిరిగి తెరుస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు.. పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన 2 నెలల కాలంలోనే రాష్ట్రంలో 100 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ప్రస్తుతం గురువారం గుడివాడలో అధికారికంగా ఒక్క క్యాంటీన్‌నే ప్రారంభిస్తున్నా.. మరుసటి రోజు నుంచి 99 క్యాంటీన్లను ప్రారంభిస్తారు. ఇదిలావుంటే.. రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని అనేక మంది దాతలు ముందుకు వస్తున్నారు. భూరి విరాళాలు సమర్పిస్తున్నారు. తొలుత అన్న క్యాంటీన్‌కు సీఎం చంద్రబాబు సతీమణి.. నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ పేరుతో కోటి రూపాయలను విరాళంగా ప్రకటించి.. మంత్రి నారాయణకు అందించారు. అదేవిధంగా పలువురు మంత్రులు కూడా తమ తొలి నెల వేతనాన్ని (రూ.3,30, 000) విరాళంగా అందించారు. అలానే ఎన్నారైలు కూడా అన్న క్యాంటీన్లకు విరాళాలు ప్రకటించారు. విద్యార్థులు సైతం తాము దాచుకున్న కిట్టీ బ్యాంకు సొమ్మును కూడా విరాళంగా ఇచ్చారు. అదేవిధంగా మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు.. అన్న క్యాంటీన్ కు ఆహారాన్ని అందిస్తున్న హరేకృష్ణ మూమెంట్ సంస్థకు విరాళాలు అందిస్తున్నారు. ఇప్పటికే అన్న క్యాంటీన్‌కు సుమారు రూ.10 కోట్ల వరకు విరాళాల రూపంలో అందినట్టు తెలిసింది.

## రాహుల్‌కు ఎర్రకోటలో తీవ్ర అవమానం

అక్కడే మరికొందరు ఒలింపిక్ క్రీడాకారులతో కలిసి కూర్చొన్నారు. దీనిపై ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. కేంద్రం తీరుపై ఆమె విరుచుకుపడ్డారు.నరేంద్రమోదీ గారూ.. భారతదేశ ప్రజలు, మన రాజ్యాంగం రాహుల్ గాంధీకి లోక్ సభలో విపక్ష నేత పదవి అప్పగించారని షర్మిల గుర్తుచేశారు. ఇది మీకు ఆమోదయోగ్యమైనదిగా అనిపించినా, అనిపించకపోయినా తప్పనిసరిగా అంగీకరించ వలసిన వాస్తవం అన్నారు. భారతదేశ ప్రజలు మీ నిరంకుశ, భారమైన పాలన నుండి తప్పుకున్నారని అంగీకరించడానికి మీరు పోరాడుతున్నట్లు కనిపిస్తోందని షర్మిల తెలిపారు. అందుకే ప్రోటోకాల్‌ను స్పష్టంగా ఉల్లంఘిస్తూ, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాహుల్ గాంధీని వెనుక వరుసలోకి నెట్టడం వంటి చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోందన్నారు.

## వైఎస్ భారతి ?

ఎన్నికల వేళ న్యూట్రల్ పొలిటికల్ స్టాండ్ నుంచి తప్పుకుని తమ కుమార్తె కాంగ్రెస్ ఏపీసీ చీఫ్ అయిన వైఎస్ షర్మిల వైపు నిలబడ్డారు. దాంతో వైసీపీ క్యాడర్ అంతా ఆమె పైన గుర్రుగా ఉందని వార్తలు వచ్చాయి. అంతే కాదు వైసీపీకి చెందిన మాజీ మంత్రి పేర్ని నాని, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వంటి వారు కూడా తల్లీ చెల్లెళ్ళ వల్లనే పార్టీ దారుణంగా దెబ్బ తిందని కామెంట్స్ చేశారు. దాంతో పాటు వైఎస్సార్ కుటుంబంలో గ్యాప్ అలాగే కంటిన్యూ అవుతోంది. ఎన్నికలు ముగిసి వైసీపీ ఓటమి పాలు అయినా కుటుంబంలో సర్దుబాట్లు అయితే లేవు. వైఎస్ జగన్ ఒంటరి పోరాటమే చేస్తున్నారు అని అంటున్నారు. దాంతో వైసీపీలో ఇపుడు కొత్త చర్చకు తెర లేచింది. వైఎస్ భారతి తొందరలో రాజకీయ అరంగేట్రం చేస్తారని, ఈ మేరకు వైఎస్ జగన్ దగ్గరుండి మరీ తగిన విధంగా ఆమె పొలిటికల్ అరంగేట్రానికి ఫ్లాట్ ఫారాన్ని తయారు చేస్తున్నారు అని అంటున్నారు. మరో వైపు చూస్తే కనుక వైఎస్సార్ ఫ్యామిలీ కోడలు అయిన భారతికి రాజకీయాలు అయితే కొత్త ఏమీ కాదు, ఆమె కడప ఎన్నికల వేల గతంలో మామ వైఎస్సార్ కోసం ఆ తరువాత భర్త వైఎస్ జగన్ కోసం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ వచ్చారు. ఇపుడు ఆమె ఏపీవ్యాప్తంగా వైసీపీకి కీలక నేతగా పరిచయం కాబోతున్నారు అని అంటున్నారు. వైసీపీలో చూస్తే మహిళా నేతల కొరత ఉంది. గతంలో వైఎస్ షర్మిల వైఎస్ విజయమ్మ వైసీపీ తరఫున విస్తృతంగా ప్రచారం చేసేవారు. ఆ విధంగా మహిళా ఓటు బ్యాంకు ని ఆకర్షించేవారు. కానీ 2024 ఎన్నికల్లో జగన్ ఒక్కరే ప్రచారం చేశారు. మహిళల కోసం సంక్షేమ పథకాలు వైసీపీ ఎన్నో అమలు చేసినా దాని కంటే డబుల్ ఇస్తామని టీడీపీ కూటమి చెప్పడంతో జనాలు ఆ వైపుగా మళ్ళిపోయారు. ఇక అధికారంలో ఉన్న టీడీపీ కూటమి ప్రభుత్వం రానున్న రోజులలో మహిళలకు ఉచిత బస్సు హామీను అమలు చేస్తే వారు ఆ వైపే ఉంటారు అని కూడా అంటున్నారు. తల్లికి వందనం పేరుతో కార్యక్రమం అమలు చేసినా లేక 18 ఏళ్ళు నిండిన మహిళల ఖాతాలలో నగదు బదిలీ చేసినా వైసీపీని మహిళా జనాలు పూర్తిగా మరచి పోయే ప్రమాదం ఉందని కూడా అంటున్నారు. దీంతో బలమైన గట్టి మహిళా గొంతుక వైసీపీకి అవసరం అని గుర్తించే జగన్ తన భార్య చేత రాజకీయ అరంగేట్రం చేయిస్తున్నారు అని అంటున్నారు. వైఎస్సార్ కోడలిగానే ఆమెను జనంలోకి పంపేలా భారీ ప్రణాళికలను వేస్తున్నారు అని అంటున్నారు. వైఎస్సార్ వారసత్వం కోసం ఒక వైపు కుమార్తె షర్మిల పీసీసీ చీఫ్ గా కాచుకుని కూర్చున్నారు. అయితే కోడలుగా ఆయన ఇంటి పేరుతో ఉన్న భారతికే ఎక్కువ వారసత్వ అధికారాలు ఉంటాయన్నది వైసీపీ వ్యూహకర్తల భావనగా ఉంది. అందువల్ల వైఎస్సార్ కోడలిగా భారతిని జనంలోకి తెస్తే కచ్చితంగా కాంగ్రెస్ కి షర్మిలకు కూడా ధీటైన చెక్ పెట్టవచ్చు అన్నది మరో వ్యూహంగా ఉంది అని అంటున్నారు. వైఎస్ భారతి చేత షర్మిలకు కౌంటర్లు ఇప్పించడం ద్వారా ఆమె వైపు నుంచి వచ్చే విమర్శలకు సరైన జవాబు చెప్పించవచ్చు అని కూడా అంటున్నారు. అనుకున్నది అనుకున్నట్లుగా జరిగితే మాత్రం వైఎస్ భారతి రాజకీయ అరంగేట్రం కొత్త ఏడాది అంటే 2025 జనవరిలో జరగవచ్చు అనీంటున్నారు. గతంలో వైఎస్ భారతి రాజకీయ ప్రవేశానికి షర్మిల రూపంలో అడ్డు ఉందని ఇపుడు అలాంటి పోటీ కూడా లేదని ఇదే మంచి తరుణం అని కూడా భావిస్తున్నారుట. వైఎస్ భారతి రాజకీయ అరంగేట్రం అదిరిపోయే రేంజిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది.

## మా తుఝే సలాం!

విజయవాడ : భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐఎంజీ స్టేడియంలో సీఎం చంద్రబాబు నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జేసీ నిధి మీనాతో కలిసి కలెక్టర్ సృజన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆవరణలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేడుకల్లో పాల్గొన్న పిల్లలకు మొక్కలు, చాక్లెట్లు పంచారు. మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి కలెక్టర్ సృజన, డీసీపీ హరికృష్ణ పతకాలను అందజేశారు. విజయవాడ ఏఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన స్వాతంత్ర్యదిన వేడుకల్లో ఈ పతకాలను అందజేశారు.

**కృష్ణా జిల్లాలో :** మచిలీప్నటం/మచిలీపట్నం టౌన్ : మచిలీపట్నంలో 78వ స్వాతంత్ర్య వేడుకలు స్థానిక పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకల్లో ఎస్పీ ఆర్.గంగాధరరావు నేతృత్వంలో పోలీసు కవాతు, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశేష సేవలు అందించినవారికి కలెక్టర్ డి.కె.బాలాజీతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

**దేశభక్తిని ప్రభోదించిన విద్యార్థుల నృత్య ప్రదర్శనలు** : విద్యార్థులు ప్రదర్శించిన పలు నాట్య ప్రదర్శనలు, దేశభక్తిని ప్రభోదించాయి. ఈ ప్రదర్శనలో జిల్లా పరిషత్ చిన్నాపురం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన హర్ ఘర్ తిరంగాకు ప్రథమ, నిర్మలా హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ఏక్‌తేరా నామ్ ద్వితీయ బహుమతి అందించారు. కోలవెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగాసనాలు వేస్తూ అందించిన ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించింది. ఉయ్యూరు విశ్వశాంతి స్కూల్ విద్యార్థులు బ్యాండు వాయిస్తూ ప్రదర్శించిన నృత్యం ఉత్సాహపరిచింది.

**జిల్లా ప్రగతికి ప్రతిబింబాలుగా శకటాలు :** వేడుకల్లోని శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. కొన్ని శకటాల్లో చిత్రాలు, బొమ్మలే కాకుండా లైవ్ అంశాలను ప్రకటించారు. వీటిలో విద్యాశాఖ సమగ్ర శిక్ష శకటం ప్రథమ బహుమతి సాధించింది. నీటి యాజమాన్య సంస్థ శకటం ద్వితీయ బహుమతి సాధించింది. జిల్లాలో పనికి ఆహార పథకం కింద చేపడుతున్న సేవలకు ఈ శకటం అద్దం పట్టింది. వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి సంక్షేమ శాఖ శకటాలు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను చాటి చెప్పాయి. వివిధ శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ప్రగతికి దర్పణాలుగా నిలిచాయి.

## జాతీయ పతాకావిష్కరణ

దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఢిల్లీలోని ఎర్రకోటలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం ఘటించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ప్రస్తావించిన ఆయన వారి భద్రత గురించి 140 కోట్ల భారతీయులు కలత చెందుతున్నారని తెలిపారు. అలాగే బంగ్లాదేశ్ లో మైనారిటీల భద్రత గురించి కూడా ఆందోళన నెలకొందన్నారు. బంగ్లాదేశ్ కు ఎప్పుడూ భారత్ సన్నిహిత మిత్రదేశంగా కొనసాగుతుందని మోదీ తెలిపారు. ఆ దేశ పురోగతికి శ్రేయోభిలాషిగా ఉంటామన్నారు. బంగ్లాదేశ్ లో నెలకొన్న ప్రస్తుత రాజకీయ అస్థిరత పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయని ఆశిస్తున్నామని వెల్లడించారు. హిందువులు, ఇతర మైనారిటీల భద్రతకు బంగ్లా సర్కారు ప్రాధాన్యమివ్వాలని కోరారు. రిజర్వేషన్ల సందర్భంగా ఏర్పడిన అల్లర్లు శ్రుతి మించడంతో ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వదిలి వెళ్లిపోయారు. దీంతో తాత్కాలిక ప్రభుత్వాన్ని సైన్యం ఏర్పాటు చేసింది. దీంతో 15 ఏళ్ల షేక్ హసీనా సర్కారు పాలన అర్థాంతరంగా ముగిసింది. అప్పటి నుంచి ఆ దేశంలో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఇదే అంశాన్ని ప్రస్తావించిన ప్రధాని మోదీ పలు అంశాలను ప్రస్తావించారు. పలు రంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని వెల్లడించారు. నాయకత్వ స్థానాల్లోనూ ఉన్నారని గుర్తు చేశారు. అయితే మహిళలపై జరుగుతున్న దాడులతో దేశ ప్రజలతోపాటు తనను ఆందోళనకు గురి చేస్తున్నాయన్నారు. వీటిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు సమాజం తీవ్రంగా పరిగణించాలని కోరారు. మహిళలపై దాడుల కేసులను వేగంగా దర్యాప్తు చేయాల్సి ఉందన్నారు. ఈ క్రమంలో నిందితులకు కఠిన శిక్షలు విధించాలన్నారు. ఇలా చేస్తేనే సమాజంలో నమ్మకం కుదురుతుందన్నారు. అదేవిధంగా మనదేశంలో ప్రజలు పిల్లల చదువులకు లక్షల రూపాయల ఖర్చు చేస్తున్నారని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

## పవన్‌కళ్యాణ్ సెల్ఫీ

నుంచి గౌరవ వందనం తీసుకున్నారు. ఈ క్రమంలో స్టేజీపై కూతురు ఆద్యతో సెల్ఫీ తీసుకున్నారు. ఎన్టీఆర్‌కు పెను ప్రమాదం..తీవ్ర గాయాలు కాకినాడలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఓ ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూతురు ఆద్యతో కలిసి పంద్రాగస్టు వేడుకలకు హాజరయ్యారు. జెండా ఎగురవేసిన తర్వాత వేదికపై పైకి వచ్చిన పవణ్ కల్యాణ్ తన కూతురు ఆద్య కొణిదెలతో కలిసి సెల్ఫీ తీసుకున్నారు. తన తండ్రి పవన్ కళ్యాణ్ సెల్ఫీ తీస్తుంటే.. కూతురు ఆద్య మాత్రం క్యూట్‌గా ఫోటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్‌గా మారాయి. ఇక, ఈ ఫోటోను చూసిన పవన్ కల్యాణ్ అభిమానులు, జనసేన కేడర్ తెగ సంబరపడిపోతున్నారు. ఈ ఫొటో చూసిన చాలామంది నెటిజన్లు, అభిమానులు విభిన్నంగా స్పందిస్తున్నారు. ఆయన అభిమానులు మాత్రం పవన్‌కళ్యాణ్‌కు కూతురంటే ఎంతో ప్రేమ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## అగ్ని మ్యాన్ కన్నుమూత

ఆయన కీలక పాత్ర పోషించారు. అగ్ని క్షిపణులకు సంబంధించి మొదటి ప్రోగ్రామ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన అగర్వాల్‌ను 'అగ్ని మ్యాన్'(అగ్ని క్షిపణి పితామహుడు)గా పేర్కొంటున్నట్లు డీఆర్డీవో వర్గాలు వెల్లడించాయి. రామ్ నారాయణ్ అగర్వాల్ మృతి పట్ల పలువురు శాస్త్రవేత్తలు సంతాపం వ్యక్తం చేశారు. డీఆర్డీవో ఒక లెజెండ్‌ను కోల్పోయిందని ఆ సంస్థ మాజీ చీఫ్, క్షిపణి శాస్త్రవేత్త డాక్టర్ జి. సతీశ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అగర్వాల్ మృతి పట్ల డీఆర్డీవో ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. అగర్వాల్ డైరెక్టర్ ఏఎన్ఎల్‌గా పదవీ విరమణ చేశారని, రెండు దశాబ్దాలకుపైగా అగ్ని క్షిపణి ప్రోగ్రాంకు సారథ్యం వహించిన ఘనత ఆయనదేనని ప్రశంసించింది. పద్మశ్రీ, పద్మభూషణ్ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్న డాక్టర్ రామ్ నారాయణ్ మృతి విచారకరమని డీఆర్డీవో పేర్కొంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్(ట్విట్టర్) వేదికగా వ్యాఖ్యానించింది. అగర్వాల్ మృతి పట్ల పలువురు శాస్త్రవేత్తలతోపాటు రాజకీయ నాయకులు సంతాపం తెలిపారు. రామ్ నారాయణ్ అగర్వాల్ 1941, జులై 24న వ్యాపారుల కుటుంబంలో జన్మించారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో అగర్వాల్ విద్యనభ్యసించారు. 1983లో ప్రారంభమైన అగ్ని క్షిపణి కార్యక్రమానికి అగర్వాల్ రెండు దశాబ్దాలపాటు నాయకత్వం వహించారు.

## నెతన్యా ట్రంప్ మంతనాలు ?!

ఇజ్రాయెల్ ప్రధాని. అయితే.. హమాస్‌తో యుద్ధం కారణంగా.. ఇటు ఇజ్రాయెల్ కూడా తీవ్రంగా నష్టపోతోంది. అయితే.. ఈ యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ దేశాలు కోరుతున్నాయి. కానీ, నెతన్యాహూ మాత్రం తన పట్టునువదిలి పెట్టడం లేదు. ఈ నేపథ్యంలో నెతన్యాహూతో అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మంతనాలు జరపడం సర్వత్రా ఆసక్తిగా మారింది. అయితే.. ఈ చర్చలు నిజమేనా? కాదా? అనే సందేహాలు నెలకొన్నాయి. అయితే.. వాస్తవానికి నెతన్యాహూ .. ట్రంప్‌లు ఇద్దరూ మిత్రులే కావడం, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలవాలని కోరుకుంటున్నట్టు గతంలో నెతన్యాహూ ప్రకటించారు. అయితే.. వీరిద్దరి మధ్య చర్చల్లో యుద్ధం ఆపాలన్న సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. హమాస్‌తో యుద్ధాన్ని కట్టిబెట్టారని, కాల్పుల విరమణ ఒప్పందం చేసుకునేలా ముందుకు రావాలని ట్రంప్ సూచించినట్టు యాక్సిస్ మీడియా రిపోర్టు చేసింది.

## ఉద్రిక్తతల వేళ ఉక్రెయిన్‌కు మోదీ

జరిపిన రష్యా పర్యటన. 2022లో ఉక్రెయిన్ పై రష్యా మొదలు పెట్టిన యుద్ధం తర్వాత ఆ దేశంలో పర్యటించిన అత్యంత కీలక నాయకుడు మోదీ మాత్రమే అని చెప్పాలి. ఉత్తర కొరియా, చైనా, పాకిస్థాన్ అధినేతలు రష్యాకు వెళ్లినా, రష్యా అధ్యక్షుడు ఈ దేశాలకు వచ్చినా అది పెద్ద విషయం కాదు. ఇప్పుడిప్పుడే ప్రపంచ శక్తిగా ఎదుగుతున్న భారత్ కు ప్రధానిగా ఉన్న నాయకుడు ఈ సమయంలో రష్యాలో పర్యటించడం అంటే.. అది అమెరికా సహా పశ్చిమ దేశాలకు కంటగింపే. మోదీ ప్రధాని అయ్యాక గతంలో రష్యాలో పర్యటించారు. అప్పటికే పుతిన్ రష్యా అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, ఉక్రెయిన్ పై రష్యా యుద్ధాన్ని అమెరికా సారథ్యంలోని నాటో కూటమి తీవ్రంగా నిరసిస్తుండగా.. పర్యటించడమే కాక పుతిన్ ను ఆలింగనం చేసుకున్నారు. దీంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది యుద్ధాల కాలం కాదని.. సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని భారత్ చెబుతోంది. పుతిన్ కూ ఓసారి మోదీ ఇదే సంగతి చెప్పారు. ఐక్యరాజ్య సమితిలోనూ భారత్ పలుసార్లు తటస్థంగా వ్యవహరించింది. అలాంటిది మూడోసారి గెలిచాక అనూహ్యంగా రష్యా వెళ్లారు. ఇది ఎంతైనా అమెరికా వంటి దేశాలకు ఆగ్రహం తెప్పించి ఉంటుంది.

**2 నెలల్లోపే ఉక్రెయిన్‌కు :** రష్యా పర్యటన వివాదాస్పదం అయినందుకో ఏమో..? మోదీ ఆ వెంటనే ఉక్రెయిన్ వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అది కూడా రెండు నెలలు తిరగకుండానే. కాగా, మోదీ ఉక్రెయిన్ టూర్ పై అమెరికా స్పందించింది. ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి నెలకొల్పేందుకు భారత్ ప్రయత్నాలను స్వాగతించింది. అమెరికా విదేశాంగ శాఖ డిప్యూటీ స్పోక్స్ పర్సన్ వేదాంత్ పటేల్ మీడియాతో మాట్లాడుతూ.. మోదీ పర్యటన ఎప్పుడు ఉంటుందనేది ఆయన కార్యాలయం ధ్రువీకరించాల్సి ఉందని, తాము చెప్పడానికి ఏమీ లేదని వ్యాఖ్యానించారు. కాగా, మోదీ గతంలో ఉక్రెయిన్ వెళ్లిందీ లేనిదీ తెలియరాకున్నా.. ఈ నెల 23న వెళ్తారని తెలుస్తోంది. ఇటీవల ఇటలీలో జరిగిన జి-7 సదస్సుకు ప్రత్యేక ఆహ్వానిత హోదాలో పాల్గొన్న మోదీ.. జెలెన్ స్కీతో భేటీ అయ్యారు. ఎన్నికల్లో గెలిచిన సమయంలో మోదీకి జెలెన్ స్కీ ఫోన్ చేసి అభినందనలు తెలియజేశారు. తమ దేశంలో పర్యటించాల్సిందిగా కోరారు.

## ఎందుకివ్వలేదు

ఇస్తామని చెప్పి కూడా ఇవ్వలేదన్నారు. ఈ కారణంగా ఆసుపత్రులను నడపలేని పరిస్థితి నెలకొందని ప్రైవేటు యాజమాన్యాలు పేర్కొన్నారు. దీనిపై తాజాగా స్పందించిన కాంగ్రెస్ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల.. గత జగన్ సర్కారుపై నిప్పులు చెరిగారు. తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ తీసుకువచ్చిన అద్భుత పథకాల్లో ఆరోగ్య శ్రీ ఒకటని తెలిపారు. ఇతర రాష్ట్రాలు సహా కేంద్రం, అమెరికా వంటి దేశాలు కూడా దీనిని కాపీ కొట్టాయన్నారు. పేదలకు సైతం కార్పొరేట్ వైద్యాన్నిఅందించాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన ఆరోగ్య శ్రీని జగన్ నత్తనడకన నడిపించారన్నారు. వైఎస్ కు వారసుడినని చెప్పుకొనే జగన్.. ఆరోగ్య శ్రీని ఇంత దారుణంగా ఎందుకు దిగజార్చారో సమాధానం చెప్పాలని షర్మిల నిలదీశారు. అంతేకాదు.. గత ఏడాది సెప్టెంబరు నుంచి నిధులు ఎందుకు ఇవ్వలేదన్నారు. 2500 కోట్ల నుంచి రూ.3000 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయిన పాపం జగన్ ప్రభుత్వానిదేనని, దీనికి ఆయనే స్పందించాల్సి ఉందని తెలిపారు. వైఎస్ వారసుడినని చెప్పుకొని అధికారంలోకి వచ్చినజగన్ ఆయన పెట్టిన పథకాన్ని నీరుగార్చడం దారుణమని విమర్శిం చారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆరోగ్య శ్రీపథకాన్ని కూడా అమలు చేయకుండా జగన్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.

## లోకేశ్ ఫారిన్ టూర్ రచ్చ రచ్చ!

నువ్వు చేసిన నిర్వాకాలేంటి?' అంటూ వైసీపీ.. నారా లోకేశ్ ను లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలకు దిగింది. ఈ పోస్టును లోకేశ్ ఎక్స్ హ్యాండిల్ ను ట్యాగ్ చేసింది. వైసీపీ పోస్టుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు."ఫేకు జగన్.. నాది రెడ్ బుక్ మాత్రమే కాదు ఓపెన్ బుక్ కూడా! నీలాగా నాకు క్విడ్ ప్రో కో, మనీ లాండరింగ్ వ్యవహారాలు, సీబీఐ కేసులు లేవు. విదేశాలకు వెళ్లాలంటే నీ మాదిరిగా కోర్టు అనుమతులు తీసుకోవాల్సిన అవసరం నాకు లేదు. బాధ్యత గల రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల అనుమతితోనే విదేశాలు వెళ్ళాను. జనాలు కొట్టిన స్లిప్పర్ షాట్ నుండి కోలుకోవడానికి కొంత టైం పడుతుంది... చిల్ బ్రో! సరే కానీ బాబాయ్ ను లేపేసింది ఎవరో చెప్పే దమ్ముందా జగన్?".. అంటూ లోకేశ్ తన పోస్టులో ధీటుగా ప్రతిస్పందించారు. అంతేకాకుండా.. ఫేక్ జగన్, ఆంధ్రప్రదేశ్ అంటూ హ్యాష్ ట్యాగులను కూడా తన పోస్టుకు లోకేశ్ జోడించారు. అలాగే తన విదేశీ టూరుకు సంబంధించిన ట్రాన్సిట్ పత్రాన్ని కూడా ఆయన పోస్టు చేశారు. అందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తీసుకుని లోకేశ్ జర్మనీలో పర్యటించినట్టు ఉంది. లోకేశ్ ప్రతిస్పందనతో తృప్తిపడని వైసీపీ ఆయనను మరోసారి కెలికింది. 'లోకేష్ చివరకు నువ్వు నిజం ఒప్పుకోక తప్పలేదు.. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి కూడా ప్రజలెవ్వరికీ చెప్పకుండా వారం రోజులు విదేశాలకు చెక్కేశావ్.. మేం ప్రశ్నిస్తే కాని నువ్వు బయటపెట్టలేదు. నువ్వు ఓపెన్ బుక్ అయితే నీ టూర్ షెడ్యూల్ అధికారికంగా ఎందుకు విడుదల చేయలేదు?.. నీకోసం ఆగస్టు 2న జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఎందుకు ఆగస్టు 7కు వాయిదా వేయించావు?.. ఇన్నిరోజులపాటు ఆ టూర్ సమాచారాన్ని ఎందుకు దాచావ్?.. ఎక్కడకు వెళ్లావో నిర్భయంగా చెప్పొచ్చుగా? ఇక్కడే అర్థం అవుతోంది ఫేక్ ఎవరో".. అంటూ వైసీపీ ఎక్స్ లో లోకేశ్ పై విరుచుకుపడింది. "అదే వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అన్ని అనుమతులు తీసుకుని తన కుమార్తెలను చూడ్డానికి వెళ్తే నీ మనుషుల ద్వారా నానా యాగీ చేయించావ్.

## నల్లేరులా దూసుకువస్తున్న నల్లారి !

చరిత్ర సృష్టించారు. అప్పట్లో నల్లారికి కాంగ్రెస్ అధినాయకత్వం ఇచ్చిన టాస్క్ ఏంటి అంటే జగన్ ని కట్టడి చేయడం. దాని కోసం ఆయన చేయని ప్రయత్నం లేదు. అదే క్రమంలో చిత్తూరు జిల్లాలో బద్ధ శత్రువులుగా దశాబ్దాల నాటి నుంచి ఉన్న చంద్రబాబు నల్లారి కుటుంబాలు కూడా కలసి రాజకీయం చేశాయి. జగన్ మీదకు ఉమ్మడిగానే ఎత్తులు వేసి మరీ అరెస్ట్ దాకా కథను నడిపించాయి. ఇక విభజన ఏపీలో నల్లారి పాత్ర ఏమీ లేదు. ఆయన కాంగ్రెస్ ని వీడి సమైక్యాంధ్ర పార్టీ పెట్టారు. 2014లో ఆ పార్టీ ఓటమితో ఆయన తెర మరుగు అయ్యారు. మళ్లీ కాంగ్రెస్ లో చేరారు. 2019 తరువాత కాంగ్రెస్ ని వీడి బీజేపీలో చేరారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాజంపేట నుంచి బీజేపీ తరఫున పోటీ చేసి ఎనభై వేల ఓట్ల తేడాతో ఓటమి పాలు అయ్యారు. ఓడిన రెండున్నర నెలల తరువాత నల్లారి వారు మళ్లీ జనంలోకి తాజాగా వచ్చారు. వస్తూనే ఆయన జగన్ ని గట్టిగా టార్గెట్ చేశారు అనంతపురం లో జరిగిన బీజేపీ నేతల సమావేశంలో జగన్ మీద నల్లారి తీవ్ర విమర్శలే చేశారు. సొంత బాబాయ్ హత్య కేసునే పట్టించుకోని జగన్ ఏపీ ప్రజలను ఎందుకు పట్టించుకుంటారు అని ప్రశ్నించారు. అయిదేళ్ల పాటు అరాచక పాలన సాగించిన జగన్ ని ప్రజలు ఎప్పటికీ మరచిపోరని అన్నారు. కొత్త జిల్లాల వల్ల ప్రయోజనం శూన్యం అని ఇది దండగమారి వ్యవహారం అని జగన్ మీద ధ్వజమెత్తారు. తానే కనుక సీఎం అయి ఉంటే పాత జిల్లాలనే ఏపీలో కొనసాగించేవాడిని అని ఆయన అన్నారు. జగన్ నిర్లక్ష్య పూరితమైన పాలన వల్ల ఏపీ ప్రజలు పూఒర్తిగా నష్టపోయారు అని నల్లారి వారు ఘాటైన విమర్శలే చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులు ఎక్కడా తప్పించుకోలేరని వారికి తగిన శిక్ష పడుతుందని కూడా స్పష్టం చేశారు. ఒక వైపు జగన్ని విమర్శిస్తూనే మరో వైపు చంద్రబాబు మీద ప్రశంసల వర్షం కురిపించారు. బాబు సమర్థుడైన నాయకుడు అని కితాబు ఇచ్చారు. బాబు పాలనలో పోలవరం పూర్తి అవుతుందని అలా ఆయన చరిత్రలో నిలిచిపోతారు అని అన్నారు. అమరావతి పోలవరం పూర్తి కావడానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తుందని కూడా నల్లారి కిరణ్ చెప్పారు. పోలవరం పూర్తి అయితే రాయలసీమ జిల్లాల రైతాంగానికి కూడా ఎనలేని మేలు జరుగుతుందని ఆయన చెప్పారు.

## మార్చనున్న బొత్స ?

ఎన్నికలలో పోటీ పడడం అంటే అంతా మొదట ఆశ్చర్యపోయారు. జగన్ అయితే ఆయనను ఎంపిక చేస్తేనే నెగ్గుకుని రాగలమని భావించారు. చివరికి జగన్ ఆలోచనలే నిజం అయ్యాయి. బొత్స వంటి బిగ్ ఫిగర్ వైసీపీ నుంచి పోటీలో ఉండడం వల్లనే కూటమి కూడా తటపటాయించింది అని అంటున్నారు. బొత్స అంగబలం అర్ధబలం ప్రత్యర్థులకు ఎరుకే అని అంటున్నారు. టీడీపీ కూటమి కనుక పోటీలో నిలబడితే కోట్లాది రూపాయల వ్యయంతో కూడుకున్న ఎన్నికగా ఇది మారేది. మరి అంతటి తాహతు ఎవరికి వైసీపీలో ఉంది అన్న ప్రశ్నలు కూడా ఉండనే ఉన్నాయి. దానికి తోడు బొత్సకు ఉన్న పరిచయాలు ఆయన రాజకీయ ఎత్తులు అన్నీ కూడా వైసీపీకి కలసివస్తాయని భావనతోనే జగన్ ఆయన పేరు ప్రకటించారు. అనుకున్నది చివరికి సాధించారు. సరే ఇపుడు బొత్స కేవలం ఎమ్మెల్సీగానే ఉంటారా అంటే అబ్బే కుదరదు అని అంటున్నారు. జగన్ ఆయనను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీకి పెట్టినప్పుడే బొత్స కండిషన్లు పెట్టారని ప్రచారం సాగింది. దాని ప్రకారం బొత్సకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడి హోదా ఇవ్వాల్సి ఉంటుంది. అంటే ఇది కేబినెట్ ర్యాంక్ పదవి. ఒక విధంగా చూస్తే జగన్ ప్రస్తుతం ఉన్న స్థితి కంటే పెద్ద పదవి. వైసీపీలో పెద్ద పదవిలో బొత్స ఉంటే జగన్ ఒక సాధారణ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ఉండాల్సి ఉంటుంది. ఇక ప్రస్తుతం శాసనమండలిలో లేళ్ల అప్పిరెడ్డి వైసీపీకి అపొజిషన్ లీడర్ గా ఉన్నారు. ఆయన తొలిసారి ఎమ్మెల్సీ. రాజకీయంగా బొత్స తో పోలిస్తే అనుభవం తక్కువ. జగన్ కి నమ్మిన బంటు. ఆయన ఈ కీలకమైన పదవిలో ఉన్నా ఫరవాలేదు కానీ బొత్స ఉంటే మాత్రం వైసీపీకి లాభమెంత అదే సమయంలో ఇబ్బందులు ఏమైనా ఫ్యూచర్ లో వస్తాయా అన్న చర్చ కూడా సాగుతోంది. ఎందుకంటే బొత్స సీనియర్ మోస్ట్ లీడర్. తృటిలో ఆయనకు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి పదవి అవకాశం తప్పింది. అయినా దానితో సమానమైన పీసీసీ చీఫ్ గా ఆయన వ్యవహరించారు. ఇక ఆయనది సుదీర్ఘమైన రాజకీయ జీవితం. ఉత్తరాంధ్రాలో బలమైన సామాజిక పునాది ఉన్న వారు. ఆయనకు అన్ని రాజకీయ పార్టీలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ఆయనను వైసీపీ మండలిలో విపక్ష నేతగా చేస్తే ఆయన గట్టిగా వైసీపీ తరఫున వాదించగలరు. కూటమిని ఇరుకున పెట్టగలరు. ఇది వైసీపీకి రాజకీయంగా లాభం. అదే సమయంలో ఆయన వేరే విధంగా వ్యవహరించినా కూటమితో సఖ్యత ప్రదర్శించినా అది వైసీపీకి తలకాయ నొప్పిగా ఉంటుంది అని అంటున్నారు. శాసనమండలిలో టీడీపీ కూటమికి మెజారిటీ లేదు. మరి ఈ అవకాశం తీసుకుని శాసన మండలి లో వైసీపీలో పెద్ద చీలికను కూటమి తేవాలని చూస్తోంది. బొత్స ఈ కీలక సమయంలో ఏ విధంగా వ్యవహరిస్తారు అన్నది కూడా చూడాల్సి ఉంది. బొత్స మీద కూటమి కన్ను పడితే మాత్రం ఆయన స్టాండ్ ఏ వైపున ఉంటుంది అన్నది కూడా ఆలోచించాల్సిందే అని అంటున్నారు. మరో వైపు ఏపీ మీద కాంగ్రెస్ కూడా కన్నేసింది. బొత్స వంటి సీనియర్ లీడర్ ని తన వైపు తిప్పుకోవాలని చూస్తోంది. కేవలం బొత్స ఒక్కరూ వస్తే లాభం లేదు. ఆయన వెంట దండీగా నాయకులు కూడా వస్తే ఏపీ పీసీసీ కిరీటం కూడా బొత్సకు పెడతారు అని ప్రచారం సాగుతోంది. నిజానికి ఇవన్నీ పుకారులుగానే ఉన్నాయి. ఏది ఏమైనా బొత్స రాజకీయంగా తెలివైన వారు అన్నది అంతా అంగీకరించాల్సిన విషయం. వైసీపీ ఇపుడు క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ఆయన వాడుకుని వైసీపీకి మంచి రాజకీయ ఆయుధం అవుతారా లేక ప్రత్యర్థి పార్టీల వ్యూహాలలో చిక్కుకుంటారా అన్నది చూడాల్సి ఉంది. మొత్తానికి బొత్స పెద్దల సభకు రావడం ద్వారా వైసీపీ రాజకీయ జాతకాన్ని మాత్రం కచ్చితంగా మారుస్తారు అని అంటున్నారు. అది అనుకూలమా లేక ప్రతికూలమా అన్నది కాలం చెప్పాల్సిన జవాబు.

# ఎడిటర్ వాయిస్

## తక్షణం తప్పుకోవాలి

స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ ఏడాది క్రితం ఇచ్చిన నివేదిక అదానీ షేర్ల విలువను అసాధారణంగా పెంచడం ద్వారా సాగించిన లక్షల కోట్ల దోపిడీని బయట పెడితే తాజా నివేదిక వాటిని నియంత్రించాల్సిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి బుచ్ కంపెనీలకు అదానీ కంపెనీతో ఉన్న అక్రమ లావాదేవీలను కళ్లకు గట్టింది. అదానీ కంపెనీల అక్రమాల వల్ల లక్షలమంది మదుపరులు రోడ్డునపడినా కేంద్రానికి గాని, సెబీకి గాని చీమ కుట్టినట్టయినా లేదు. అరోగా తదితర కంపెనీల ద్వారా అదానీ కంపెనీలతో లావాదేవీలు జరిపినట్టు సెబీ చీఫ్ అంగీకరించారు కూడా! అంతేకాదు తనను 2017లో ఆ స్థానంలో కూర్చోబెట్టిన అదానీకి అడుగడుగునా వత్తాసు పలుకుతూ సెబీ స్వతంత్రతను పాతాళానికి పాతేశారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా ఎందుకు పెరిగిపోయాయో పరిగణనలోకి తీసుకోకుండా, షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాలపైనే గత ఏడాది ఆరోపణల తరువాత దర్యాప్తు జరిపించారు. తాజా ఆరోపణల తర్వాత కూడా స్పందన అదేవిధంగా ఉంది. పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల్లో ఆమె తనను తాను కాపాడుకుంది అని మాత్రమే సెబీ పేర్కొంది. దీనిపై ఏవిధమైన స్పష్టతా సెబీ ఇవ్వలేదు. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో మాధబి, ఆమె భర్త పెట్టుబడులుపై నేటికీ విచారణ జరుగుతున్నా వివరాలు మాత్రం బయటకు రాలేదు. గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమైనా సుప్రీంకోర్టుకు గాని, అది నియమించిన నిపుణుల కమిటీకి గాని వివరాలివ్వలేదు. సెబీ అంతగా సాగిలపడటానికి అసలు కారణం మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి, అదానీకి వున్న బంధమే అనేది అందరికీ తెలిసిందే! గత ఏడాది పార్లమెంట్‌ను స్తంభింపజేసినా.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ససేమిరా అంది. 1982 నాటికి ఒక శాతం శత కోటీశ్వరుల వద్ద ఆరు శాతం సంపద పోగుపడితే, నేడు 22.6 శాతానికి పెరిగిపోయింది. ఈ అసమానతలను తగ్గించకపోగా అనుంగు మిత్రులకు లక్షల కోట్ల ప్రజల సంపద దోచిపెట్టడం క్షంతవ్యం కాదు! విదేశీ కంపెనీలతో ప్రతిపక్షాలు కుమ్మక్కై పెట్టుబడులను అడ్డుకుంటున్నాయని, ఆర్థిక అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంద్రంతోపాటు బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న వాదనలు తాడిచెట్టు ఎందుకెక్కావంటే దూడకు గడ్డికోయడానికి అన్నట్టున్నాయి! తాజా కుంభకోణాల వల్ల లక్షలాదిమంది భారతీయ మదుపరులు రోడ్డున పడితే వారికి ఎవరు భద్రత కల్పిస్తారు? అదానీనా? సెబీనా? ప్రధాని మోడీనా? ఎన్నికల ఫలితాల తరువాత స్టాక్ మార్కెట్ ఆకాశానికెళ్తుందంటూ వ్యాఖ్యలు చేసి తీవ్రంగా నష్టపోయేలా చేసిన ప్రధాని ఇప్పటికైనా తన అనుంగు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం సాధారణ మదుపరులను బలి చేయడం మానుకోవాలి. మాధబి పురి బుచ్‌పై ఆధారాలతో సహా ఆరోపణలు చేసినందున, దీనిపై తగు దర్యాప్తు జరిగేంతవరకు సెబీ ఛైర్‌పర్సన్ పదవి నుంచి ఆమె తప్పుకోవాలి. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు, మనీ లాండరింగ్‌కు సంబంధించిన మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా మన దేశంలో షేర్‌మార్కెట్ విశ్వసనీయతకు విఘాతం కలిగించే డొల్ల కంపెనీలపై నిగ్గుతేల్చాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్



# నిర్లక్ష్య ఫలితం

పాలకులు చెప్పే మాటలకు ఆచరణకు ఏమాత్రం పొంతన ఉండదనడానికి తుంగభద్ర డ్యామ్ ప్రస్తుత పరిస్థితే నిలువెత్తు నిదర్శనం. కర్ణాటకతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఈ ప్రాజెక్టు నుండి సాగు, తాగు నీరు అందుతోంది. ఈ మూడు రాష్ట్రాలకు చెందిన లక్షలాది మంది ప్రజానీకం ఈ ప్రాజెక్టుపై ఆధారపడి ఉన్నారు. ప్రాజెక్టుకు జరగరానిది ఏదన్నా జరిగితే ఈ మూడు రాష్ట్రాలపైనా ప్రభావం పడుతుందన్నది అందరికి తెలిసిన విషయమే! ఇంత కీలకమైన ప్రాజెక్టు నిర్వహణలో ప్రభుత్వాలు, తుంగభద్ర బోర్డు నిర్లక్ష్యం ఫలితం గత శనివారం (10వ తేది) చోటుచేసుకున్న దిగ్భ్రాంతికరమైన పరిణామం! డ్యామ్‌కు ఉన్న 33 గేట్లలో 19వ గేటు అనూహ్యంగా కొట్టుకుపోయింది. దీంతో ప్రాజెక్టు కింద ఖరీఫ్ సీజన్‌లో సాగు ప్రశ్నార్థకంగా మారింది. తుంగభద్ర డ్యామ్ పూర్తి సామర్థ్యం 105 టిఎంసిలు కాగా, 40 నుండి 45 టింఎసిల నీటిని దిగువకు వదిలివేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. కృష్ణానది మీద ఉన అన్ని ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తి సామర్థ్యానికి చేరుకోవడంతో ఈ నీటిని అనివార్యంగా సముద్రానికి వదలాల్సిందే! దీంతో పాటు, పరివాహ ప్రాంత ప్రజానీకానికి ముంపు ప్రమాదం! అయితే, గేటు కొట్టుకుపోయిన తరువాత ప్రభుత్వాలు అప్రమత్తం కావడం, కొన్ని తక్షణ చర్యలు చేపట్టడం మంచిదే! ఈ సమన్వయం కొనసాగి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి స్థాయిలో జరగాలి. అంతర్రాష్ట్ర ప్రాజెక్టు కావడంతో కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణ లోని నిర్వహణ, నియంత్రణ బాధ్యతలను తుంగభద్ర బోర్డు చూస్తుంది. బోర్డు సమావేశంలో నీటి పంపకాలకు సంబంధించిన కుస్తీ తప్పితే కీలకమైన డ్యామ్ భద్రతకు సంబంధించిన చర్చ నామమాత్రమేనని సమాచారం. ఈ నిర్లక్ష్యమే 1953లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ డ్యామ్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడటానికి కారణం. ప్రమాదం జరిగిన 'శనివారం రోజు రాత్రి 12 నుండి 21వ నెంబర్ వరకు ఉన్న గేట్లను 1.50 అడుగు మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తుండగా 19వ నెంబర్ గేటు స్పిల్ వే నుండి జారి, ఒక్కసారిగా కొట్టుకుపోయింది.' అని తుంగభద్ర బోర్డు తెలిపింది. గేటును ఆపరేట్ చేయడానికి వినియోగించే చైన్‌లోని లింకు తెగిపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని, డ్యామ్‌ను కాపాడటం కోసం మిగిలిన అన్ని గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నట్లు బోర్డు వివరించింది. నిజానికి, చైన్‌లోని లింకుల సమస్య ఇప్పటికిప్పుడు వచ్చింది కాదు. మూడు నాలుగు సంవత్సరాల క్రితం కూడా ఇదే సమస్య రావడంతో అప్పటికప్పుడు హడావిడిగా వెల్డింగ్ చేసి చేతులు దులుపుకున్నారు. చైన్ పూర్తిగా పాతబడిపోయిందని, దాని స్థానంలో క్రస్ట్ గేట్లను నిర్వహించడానికి స్టీల్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ముందుకు వచ్చినప్పటికీ, ఇప్పటికీ ఆచరణ రూపం దాల్చలేదు. ఇప్పుడు గేటు పూర్తిగా కొట్టుకుపోవడంతో కొత్త గేటును హడావిడిగా తయారు చేయిస్తున్నారు. స్టాప్‌లాక్‌ను ఏర్పాటు చేయడం, కొత్త చైన్‌ను బిగించడం వంటి పనులు కూడా చేయాల్సి ఉంది. ప్రాజెక్టులో నీరు ఉండటంతో అనేక సాంకేతిక సమస్యలు ముందుకు వస్తున్నాయి. వీటన్నింటిని అధిగమించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది. తుంగభద్ర ప్రాజెక్టు ఒక్కటే కాదు, అన్నమయ్య, గుండ్లకమ్మ, పులిచింతలతో పాటు అనేక ప్రాజెక్టులు కూడా ఈ తరహా దుస్థితినే ఎదుర్కొంటున్నాయి. గేట్లకు, హైడ్రాలిక్‌లకు, రోప్‌లకు గ్రీస్ పూయడానికి కూడా నిధులు ఉండటం లేదని ఇంజినీర్లు చెబుతున్నారు. వరద నిర్వహణలో వైఫల్యం చెందడంతో అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసమై, పలువురి ప్రాణాలను తీసుకుంది. 2020 సెప్టెంబర్‌లో పులిచింతల ప్రాజెక్టులో హైడ్రాలిక్ సిస్టమ్ దెబ్బతిని గేటు కొట్టుకుపోయింది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ 10వ గేట్‌కు చెందిన రోప్ తెగిపోయింది. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో మూడవ గేట్ ధ్వంసం అయ్యింది. 2019లో దెబ్బతిన్న శ్రీశైలం ప్లంజ్‌పూల్ మరమ్మతులకు ఇప్పటి వరకు అతీగతి లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో! రైతు సంక్షేమం అంటూ మాటలు చెప్పే పాలకులు ఈ వాస్తవ స్థితిపై దృష్టి సారించాలి. ప్రాజెక్టుల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాలి. భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసి, నిర్మించిన ప్రాజెక్టులను కాపాడుకుంటేనే భావి తరాలకు భద్రత చేకూరుతుంది.

### బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా
## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆధ్వర్యంలో స్థానిక క్వారీ సెంటర్ నందు ఉన్న బీజేపీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఇతర ముఖ్య అతిధులు గా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడబాల రామకృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ యెనుముల రంగారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బూరా రామచంద్రరావు పాల్గొన్నారు.


### ఎమ్మెస్సార్ హైటెక్ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో
## 78వ స్వతంత్రం దినోత్సవం వేడుకలు

**మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి జెండా ఆవిష్కరణ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక రాజమండ్రి కంబలచెరువు ఎమ్మెస్సార్ హైటెక్ బస్టాండ్ దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మాజీ ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్ మేడపాటి షర్మిళ రెడ్డి,జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,పార్లమెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కలిసి పాల్గొని జెండా ఆవిష్కరించి జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఆరిఫ్, ఆటో యూనియన్ నాయకులు నర్సి, రాష్ట్ర బీసీ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్, వైఎస్ఆర్సిపి ఎస్సీ నాయకులు కాటం సంజయ్ (షన్),ఎం శేఖర్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న భీమరావ్



**అమలాపురం, విశ్వంవాయిస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో సమగ్ర శిక్ష లొ అస్టెంట్ ప్రోగ్రాం మరియు గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిగా పచేస్తున్న డా.ఎం.ఏ కే భీమారావ్ చేస్తున్న సేవలను స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖా మంత్రి ,కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ అవార్డు భీమారావ్ అందుకున్నారు. విద్యార్థులలో విద్య పట్ల చైతన్యం చేస్తూ, మంచి మోటివేషన్ స్పీకర్ గా విద్యపట్ల, సమాజం పట్ల, తల్లితండ్రుల పట్ల తన దైన శైలిలో మార్పులు తీసుకు వస్తూ కృషి చేస్తున్నారు ఈ సందర్భగా విద్యాశాఖచెందిన అధికార్లు, ఉపాద్యాయుల, నాయకులు, సామాజిక వేత్తలు, విద్యార్థులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.

### ఘనంగా రియల్ స్టార్ శ్రీహరి
## జయంతి కార్యక్రమం



**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక జడ్పీ హైస్కూల్ ఎదురుగా రియల్ స్టార్ శ్రీహరి జయంతి వేడుకలను శ్రీహరి అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబాజీపేట తాజా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పళ్ళ బాబ్జి శ్రీహరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీహరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. శ్రీహరి చేసిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి బూడిద వరలక్ష్మి కొర్లపాటి గోపి, సుధాబత్తుల రాము, కామిశెట్టి మధు, ఈతకోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### అల్లవరం మండల పరిషత్‌లో
## స్వాతంత్రదినోత్సవ వేడుకలు



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .ముందుగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు యిళ్ళ శేషగిరిరావు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలతో గౌరవించి జాతీయ పతాకావిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీడీవో కృష్ణమోహన్ ,మండల పరిషత్ ఎంపీటీసి సభ్యులు, సర్పంచులు,మండల విద్యాశాఖ అధికారి 1,2 ,మండల ఇంజనీరింగ్ అధికారి, ఏ పి ఓ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మండల నాయకులు పాల్గున్నారు.

### విలేకరిదార్ల అయ్యప్పకి
## చైర్ పర్సన్ రాణి పరామర్శ



**మండపేట టౌన్ న్యూస్ :** మండపేట విశ్వంవాయిస్ పత్రిక విలేకరి దార్ల అయ్యప్ప స్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన ద్విచక్ర వాహనం నుండి జారిపడి ప్రమాదానికి గురైయి మోకాళ్ళకి శాస్త్ర చికిత్స చేయించుకుని తన ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విలేకరి దార్ల అయ్యప్ప స్వామిని మున్సిపల్ చైర్ పర్సన్ రాణి నేడు పరామర్శించారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ పరామర్శ లో జేసియస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, వల్లు ప్రశాంత్‌లు ఉన్నారు.

### పురుషోత్తపట్నం గ్రామంలో ఘనంగా
## 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం పురుషోత్త పట్నం గ్రామంలో జగ్జీవన్ రావ్ నగర్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దళిత నాయకుడు మద్ది పాటి వీర్రాజు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు గ్రామ పెద్దలు దేశ నాయకుల త్యాగాలను గుర్తు చేశారు. స్వాతంత్ర దినోత్సవం కాంక్షను యువత, విద్యార్థులు, చిన్నారుల్లో రగిలించేలా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన నాయకులు, జగ్జీవన్ రావ్ యూత్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### సర్పంచ్ చెరుకూరి పాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో
## 78వ స్వాతంత్ర్య వేడుకలు



**సీతానగరం విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండేపూడి సర్పంచ్ చెరుకూరి పాల్ శ్రీనివాస్ అధ్యక్షతన 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. స్వతంత్ర సమరయోధుల త్యాగాలు స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. చినకొండేపూడి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు గన్నిన శ్రీనివాస్ మరియు పారిశుద్ధ కార్మికులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సోమరాజు, కువైట్ రాజు, ప్రసాద్ రాజు, పోలినాటి ఈశ్వరుడు, కోసూరి త్రిమూర్తులు రాజు, లక్కిశెట్టి శ్రీను, కోసూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సత్యవాణి, పంచాయతీ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## టీడ్కో నగర్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మండపేట విశ్వంవాయిస్ న్యూస్:** మండపేట గొల్లపుంత టిడ్కో నగర్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండపేట నియోజక వర్గం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రులు శ్రీవర ప్రకాష్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఏర్పాటుచేసిన వేడుకలలో వారు పాల్గొన్నారు. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడి ప్రజలంతా తనకు అండగా నిలబడ్డారని పేర్కొన్నారు. టిడిపి మైనార్టీ నాయకులు మెకానిక్ కరీం, సొసైటీ మాజీ అధ్యక్షుడు కుక్కల రామారావు, టిడిపి నాయకులు మల్లిపూడి గణేష్, మచ్చా నాగు, మిడింటి సూర్య ప్రకాష్, వాదా ప్రసాద్, జనసేనా నాయకులు శెట్టి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ కారెం రవితేజ



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో గౌరవ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, గౌరవ జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ చేతుల మీదుగా అమలాపురం ఏరియా ఆసుపత్రిలో వైద్యరంగంలో విశిష్ట సేవలకు గాను డాక్టర్ కారెం రవితేజ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు టి. నిషాంతి, జిల్లా జిల్లా ఎస్పీ , జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం వైద్య రంగంలో రోగులకు తనదైన శైలిలో అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకోవటం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ కారం రవితేజ అన్నారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు రవితేజను పూలమాలలతో అభినందించారు.

## రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ, పీ.జీ కళాశాలలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### కళాశాల విద్యార్థులచే దేశభక్తి గీతాలు ఆలాపన

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** గురువారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల ఆవరణలో 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కర్రీ రామారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ త్రివర్ణ పతాకాన్ని కళాశాల ఆవరణలో ఎగురవేశారు. ఈ సందర్భంగా బీసీ రాయ్ అవార్డు గ్రహీత మరియు భారతదేశంలోనే ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ కర్రీ రామారెడ్డి 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు విద్యార్థులకు, అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి తెలిపి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం ఎలాగ వచ్చింది దేశ జెండాను స్వతంత్ర దినోత్సవం నాడు మరియు రిపబ్లిక్ డే దినోత్సవం నాడు ఏ విధంగా ఆవిష్కరిస్తారు అనే విషయాన్ని విద్యార్థులకు తెలుపుతూ విలువలతో కూడిన జీవితం, సమాజం పట్ల ప్రతి మనిషికి అవగాహన కలిగి ఉండాలని మరియు పర్యావరణం, జల వనరులు ఏ విధంగా ఉపయోగించుకోవాలి అనే విషయాలను తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి అధ్యాపకులకు



అధ్యాపకేతర సిబ్బందికి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక స్వాతంత్రం చాలా ముఖ్యమని, మహిళలు ఆర్థిక స్వాతంత్రత సాధించిన నాడే దేశ స్వాతంత్రం కూడా సాధించినట్లనీ అన్నారు. డాక్టర్ కర్రీ రామా రెడ్డి వారి 38వ డిగ్రీ ని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టి) రూర్కి నుండి సర్టిఫికెట్ కోర్స్ ఇన్ బాడీ లాంగ్వేజ్ లో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినందుకు రాజమహేంద్రి మహిళ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ శాలువా కప్పి, పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపల్ తేతలి సత్య సౌందర్య మాట్లాడుతూ ప్రతి వ్యక్తి వ్యక్తిగత స్వాతంత్ర్యాన్ని ప్రజలు అందరూ తమ తమ హద్దులలో ఉపయోగించుకోవాలని అతిగా తీసుకుంటే ప్రమాదకరమైనది అవుతుంది అని అన్నారు. కళాశాల విద్యార్థులు పాడిన దేశభక్తి గీతాలు, దేశభక్తి నీ పెంపొందించే నృత్యాలు సభికులను దేశభక్తి మీద ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్. పి.ఓ లు ఎం.కే.ఎస్. ప్రసాద్, డి, వీర వెంకట్రావు, ఎన్.ఎస్.ఎస్. క్లర్క్ కె. సుధారాణి, , అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులను పాల్గొన్నారు.

## బాలయోగి స్టేడియంలో స్వాతంత్ర్య

# దినోత్సవ వేడుకలు



**అమలాపురంటౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** బ్రిటీష్ దొరల పాలన నుండి భరతమాతకు విముక్తి కల్పించేందుకు ప్రాణాలొడ్డి పోరాడిన ప్రతి మహనీయున్ని స్మరించుకోవాల్సిన ఆవశ్య కత ప్రతి ఒక్కరిపై ఉందని మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. స్థానిక జిఎం సి బాలయోగి స్టేడియం నందు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భిన్నత్వంలో ఏకత్వమే రక్షణగా దశబ్దాల తరబడి సాగిన స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, త్యాగ నిరతికి ఫలితమే మనకు దక్కిన స్వాతంత్ర్య ఫలాలన్నారు. జిల్లాను ప్రగతి పథంలో పయనింప చేయడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని ఆయన ఆకాంక్షించారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులై అశువులు బాసిన త్యాగమూర్తులను ఆదర్శంగా తీసుకుని నేటితరం యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. తొలుతగా మంత్రి వాసంశెట్టి సుభాష్ అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. పోలీసు వర్గాల కవాతు గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా గత ఏడాది సాధించిన అభివృద్ధి ప్రగతిని విశదీకరించారు. అనంతరం స్వేచ్ఛకు సూచికగా శాంతి కపోతాలను ఎగురవేశారు. వేడుకలలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలకు చెందిన శకటాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. వీటిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెంచిన సామాజిక పించన్ల ఇతివృతంతో ప్రదర్శించిన శకటం ప్రధమ స్థానంలో నిలిచింది. జిల్లా గనుల, భూగర్భ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఇసుక విధానం ఇతి వృతంతో పుర పరిపాలన మరియు పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోని అన్నార్దుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ల ఇతి వృతంతో ప్రదర్శించిన శకటాలు ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచాయి. అదేవిధంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలైన గేయ నృత్యరూపక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక ప్రదర్శనలో పాల్గొన్న అందరినీ విజేతలుగా ప్రకటించారు. జిల్లా పరిషత్ హైస్కూల్ గుడిమెళ్లంక ఆధ్వర్యంలో ప్రాచీన క్రీడ మల్ల కంభం ను ప్రదర్శించిన విద్యార్థు లను ప్రత్యేకంగా అభినందించారు. విధి నిర్వహణలో భాగంగా విశిష్ట సేవలు అందించిన జిల్లా అధికారులు 8 మంది మరియు ప్రభుత్వ విభాగాల్లో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన సుమారు 245 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా, డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, అమలాపురం, రామచంద్రపురం, కొత్తపేట ఆర్డీవోలు జి.కేశవర్ధన్ రెడ్డి, ఎస్.సుధా సాగర్, జి.వి.వి.సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు బ్రెడ్స్ పంపిణీ

### 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్ట్ సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆగష్టు 15న 78వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాజమండ్రి సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయంతో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలలో ఉన్న రోగులందరికి రొట్టెలు పంచడం జరిగింది. ఈ సంధర్భంగా ట్రస్టు నిర్వహకుడు డాక్టర్ ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం గవర్నమెంట్ హస్పిటల్లో రోగులకు రొట్టెలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. రోగులందరికి దేవుడు ఆరోగ్య మివ్వాలని కోరినారు. ఇప్పటివరకు సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జాతీయ స్థాయిలో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నాం, దేవుని దయతో, దాతల సహాయంతో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం కొరకు ఆర్థికంగా సహాకరించిన దాతలు నాగేంద్ర కుమార్ మాష్టర్, (కొంతమూరు)బుజ్జి (వైజాగ్) , ఏలీయా మాష్టర్ (నందరాడ) ట్రస్టు సభ్యులందరికి సహాకరించిన పోతుల తేజ, ద్వారపూడి సంతోష్, ద్వారపూడి సుందర్ లకు శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అమలాపురం

# కిరాణా వర్తక సంఘం



**అమలాపురం టౌన్ విశ్వంవాయిస్ న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అమలాపురంలో గల కిరాణా వర్తక సంఘ భవనం ఆవరణలో జెండా ఎగురవేసి అనంతరం గడియార స్తంభం సెంటర్ లో గాంధీ బొమ్మకు పూల మాలలు వేసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ప్రధాన కార్యదర్శి ఎండూరి నాగబాబు కుప్పాల రామకృష్ణ తిక్కిరెడ్డి రాంబాబు తటవర్తి సూర్యనారాయణ నిమ్మకాయల సుబ్బారావు రావూరి దొరబాబు ఇంకా కిరాణా వర్తక సంఘ సభ్యులు అందరూ పాల్గొని జెండా ఎగురవేసి పండుగ జరుపుకున్నారు.

## చిన్నకొండేపూడి గ్రామంలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం చినకొండే పూడి గ్రామంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు హాజరై పలువురు దేశ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ రెండు శతాబ్దాల పాటు ప్రజలను హింసిస్తూ పన్నులు భారం వేసి జాత్యాహంకారంతో సాగిన బ్రిటిష్ పాలనకు ఆగస్టు 15,1947లో ముగింపు పలికారని అన్నారు. భారతీయులు బ్రిటిష్ దుర్మార్గపు పాలనకు వ్యతిరేకతంగా చేపట్టిన ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి దారి తీసిందని 1857 తిరుగుబాటుతో ఈ స్వాతంత్ర్య పోరాటం తీవ్రరూపం దాల్చిందని తెలిపారు. ఎన్నో ఉద్యమాలు, వేలాది మంది ప్రాణాల బలిదానంతో దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు. ఆగస్టు 15వ తేదీన దేశంలోని అన్ని ప్రాంతాలలో విదేశాలలో భారతీయులు జెండా ఎగురవేత ఆనందదాయకం అన్నారు. సర్దార్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి గొప్ప నాయకులు అలాగే భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు మొదలైనవారు ఉన్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించు కుని తమ ప్రాణాలను పణంగా పెట్టి మన స్వాతంత్ర్యాన్ని కాపాడుతున్న మన సాయుధ దళాల వీర జవాన్లకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని పలివెల అన్నారు. అనంతరం జెండా ఎగరవేయడంతో స్కూల్ విద్యార్థులు దేశభక్తి గీతాలను ఆలపించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థులకు వడ్లమూరి సోమరాజు, వడ్లమూరి చిరం జీవి రాజు బహుమతులను అందించారు. రామచంద్రపురం గ్రామానికి చెందిన పదిమంది పేద విద్యార్థులకు బస్సు రవాణా పాసులు ఉచితంగా అందజేశారు. ముదునూరి నరసమ్మ పేరు మీద సూర్ల సుబ్రహ్మణ్యం శాస్త్రి,సూర్ల సావిత్రి, సూర్ల రాధాకృష్ణ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు 30 మందికి మొదటి బహుమతిగా 1000 రూ",రెండవ బహుమతిగా 750 రూ",మూడవ బహుమతిగా 500 రూ" లతోపాటుగా సర్టిఫికె ట్లును అందజేశారు. పదిమంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబును, వడ్లమూడరి సోమరాజును స్కూల్ యాజమాన్యం సాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చిన్నకొండేపూడి గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్ర హాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చిన్నకొండేపూడి గ్రామంలో కలిగి ఉన్న పాఠశాల స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పలివెల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నకొండేపూడి మాజీ సొసైటీ అధ్యక్షులు వడ్లమూరి సోమరాజు,వడ్లమూరి చిరంజీవి రాజు, సిపిఐ ఎంఎల్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దే నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి దేశభక్తి

# కలిగి ఉండాలి

### ప్రధానోపాధ్యాయురాలు పి. నిర్మల కుమారి



**రావులపాలెం, విశ్వంవాయిస్ :** ప్రతి విద్యార్థి అణువణువునా తమలో దేశభక్తిని పెంపొందించుకోవాలని ప్రధానో పాధ్యాయురాలు పి. నిర్మల కుమారి అన్నారు. మండలపరిది వెదిరేశ్వరం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల నెం.1 నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పి.నిర్మల కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి అణువణువునా తమలో దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్మల కుమారి మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డారు. సుమారు 200 సంవత్సరాలు బ్రిటిషర్లు భారతీ యులను పాలించి నిరంకుశ విధానాలతో చిత్ర హింసలకు గురి చేసేవారని చెప్పారు. ఆనాడు తెల్లదొరల నుండి భారతీయులను రక్షించేందుకు ఎందరో మహనీయులు పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని దక్కించుకోవడం జరిగిం దని తెలిపారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహ నీయులను సదా మనం స్మరించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆటల పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రత్యేకమైన బహుమతులను ఇవ్వడం జరిగింద న్నారు. విద్యార్థులందరికీ మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మరియు పాఠశాల నూతన కమిటీ చైర్మన్ తాడేపల్లి సూర్య నారాయణ, కమిటీ సభ్యులు గుమ్మడి పుష్పావతి, రూతు, జాన్, సుబ్బారావు, పూర్వ విద్యార్థులు దాతలుగా ఉన్నటువంటి కాశి సుబ్రహ్మణ్యం, బాలకృష్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనతంత్ర వేడుకల్లో

# పాల్గొన్న ఎమ్మెల్సీ ఇజ్రాయెల్







**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లవరం మండలం, గోడి గురుకుల బాలుర, బాలికల పాఠశాల యందు మరియు జడ్పీహెచ్ఎస్ అల్లవరం పాఠశాల యందు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గోడి గురుకుల బాయ్స్ పాఠశాల యందు జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ గోడి బాయ్స్ మరియు గర్ల్స్ పాఠశాల మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు సంపాదించుకొని మీ కుటుంబానికి, మన దేశానికి, మంచి కీర్తి తీసుకురావాలని, మనమందరము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. నా తల్లితండ్రుల పేరు మీద అనగా కీర్తిశేషులు బొమ్మి నరసింహమూర్తి మంగాయమ్మ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం పదో తరగతి, ఇంటర్మీడియట్ ఎంపీసీ మరియు బైపీసీ లలో ఎక్కువ మార్కులు సంపాదించిన వారికి మెమెంటో,2 వేల రూపాయలు నగదు బహుమతి అందజేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. గోడి బాయ్స్ గురుకుల పాఠశాలలో పదవ తరగతి టాపర్ పి అభి సాయి, ఇంటర్మీడియట్ ఎంపీసీ టాపర్ బి ప్రదీప్, బైపిసి టాపర్ ఎం. సుబ్రహ్మణ్యము లకు, గోడి గర్ల్స్ నందు పదవ తరగతి టాపర్ కే.రేష్మ శ్రీ, ఇంటర్మీడియట్ ఎంపీసీ టాపర్ పి.నాగశ్రీ అశ్విని, ఇంటర్మీడియట్ బైపీసీ టాపర్ కే.దివ్య కృప లకు మరియు అల్లవరం హై స్కూల్ ప్లస్ నందు పదో తరగతి లో ఎక్కువ మార్కులు సంపాదించిన కడలి దివ్య తేజశ్రీ మరియు ద్వితీయ బహుమతి నార్ని మనోజ్ఞ ఇంటర్మీడియట్ టాపర్స్ అల్లవరపు సత్యవతి మరియు కాసాని శిరీష లకు కీర్తిశేషులు బొమ్మి నరసింహమూర్తి మంగాయమ్మ ట్రస్ట్ పేరు మీద మెమెంటు,2 వేల నగదు బహుమతి అందజేస్తూ వారిని దుస్సాలవాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో గోడి బాయ్స్ ఎస్ఎంసి చైర్మన్ బీరా భరత్ కుమార్, గోడి గర్ల్స్ ఎస్ఎంసి చైర్పర్సన్ ఎం నాగదుర్గ, రేవు శ్రీనివాసరావు, మాకే వెంకటరమణ, కడలి సత్యప్రసాద్, గోడి బాయ్స్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, గర్ల్స్ ప్రిన్సిపల్ కిరణ్మయి, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుల త్యాగఫలం

**78వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా వేడుకలు**

**ఘనంగా 14వ వార్డు ఆంధ్రనగర్ లో జాతీయ జెండా ఆవిష్కరణ**

**మహనీయుల విగ్రహాలకు నివాళులర్పించిన బోట్ల సూర్యరావు,జొన్నాడ విల్సన్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక 14వ డివిజన్ ఆంధ్రనగర్ లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కుందేటి భరత్, పలివేల పండు (స్టిక్కీ) ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బోట్ల సూర్యారావు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. ముందుగా బాబూ జగ్గజ్జీవన్ రామ్ విగ్రహానికి జొన్నాడ విల్సన్ పూల మాలలు వేసి నివాళు లు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకుల దంగేటి అన్న వరం, కుందేటి మధు వేణి, ఢిలేశ్వరి, చితజల్లు బాబీ, కుందేటి శరత్,మోర్త రాజు, యార్లగడ్డ, కుందేటి రోహిత్ అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## పోరాటాల ఫలితం

# నేటి స్వేచ్ఛా స్వాతంత్ర్యం

**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**



**అమలాపురం న్యూస్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎందరో నాయకులు అమరవీరులు , స్వతంత్ర సమరయోధుల పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు అమలా పురం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కలెక్టరేట్లోని మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మువ్వన్నెల జెండా ఆవిష్కరించి, జెండా గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో నాయకులు అమరవీరులు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాల ఫలితంగా బ్రిటిష్ కబంధ హస్తాల నుంచి విముక్తి పొంది భారతావనికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. స్వాతంత్రం లభించిన నాటి నుంచి దేశాన్ని సంక్షేమం అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళ్లేందుకు నాయకుల కృషి ఎనలేనిది అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రెండవ కలెక్టర్ గా రావడం సంతోషంగా ఉందని రానున్న రోజుల్లో జిల్లా లో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన చిన్నారులకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి జిల్లా రెవెన్యూ అధికారి యం వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కోరుకొండ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోరుకొండ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో హేమ సుందర రావు, తాసిల్దార్ కార్యాలయంలో సుస్వాగతం, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆనంద్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ నాగ మురళి, కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, కోరుకొండ తెదేపా కార్యాలయంలో రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కోరుకొండ గాంధీ చౌక్ సెంటర్లో భాజపా రాష్ట్ర నాయకులు ఏపీ ఆర్ చౌదరి, కోరుకొండ సచివాలయంలో సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ గణేష్, పశ్చిమ గోనగూడెం సచివాలయంలో సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్, సరస్వతి విద్యానికేతన్ లో కరస్పాండెంట్ పెనకటి గంగాధర్, శిరిడి సాయి విద్యానికేతన్ లో కరెస్పాండెంట్ సత్యం శ్యామల శ్రీనివాస్, షీలాది విద్యాలయంలో కరెస్పాండెంట్ గరగ పద్మావతి చంటి, వివిధ ప్రభుత్వ పాఠశాలలోనూ జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశభక్తి గీతాల ఆలాపన అనంతరం స్వాతంత్రోద్యమంలో ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తులకు ఘనంగా నివాళులర్పించి వారి వీరోచిత గాధలను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సెక్రటరీలు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి కల్గి ఉండాలి

**ఎంపి ఎస్‌లో ఘనంగా వేడుకలు**



**మండపేట టౌన్,విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతి విద్యార్థి అణువణువునా తమలో దేశభక్తిని పెంపొందించుకోవాలని మండపేట ఎంపీఎస్ విద్యా సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు అన్నారు. మండపేట ఎంపీఎస్ స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. అనంతరం ఆయన విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పుడంటే మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వంటి వారి పరిపాలన చూస్తున్నామని, ఒకప్పుడు అయితే ఇలాంటి వారి స్థానం లో బ్రిటిష్ వారు ఉండి మనపై పెత్తనం చేసేవారని తెలిపారు. సుమారు 200 సంవత్సరాలు ఇదే విధంగా బ్రిటిషర్లు భారతీయులను పాలించి నిరంకుశ విధానాలతో చిత్ర హింసలకు గురి చేసేవారని చెప్పారు. ఆనాడు తెల్లదొరల నుండి భారతీయులను రక్షించేందుకు ఎందరో మహనీయులు పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహనీయులను సదా మనం స్మరించుకోవాలని తెలిపారు. అనంతరం ఇటీవల స్కూల్లో నిర్వహించిన కేబినెట్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను ప్రకటించారు. స్కూల్ హెడ్ బాయ్ గా వాసంసెట్టి గుణశేఖర్ , హెడ్ గర్ల్ గా షేక్ తుబా అరాఫత్ , డిప్యూటీ హెడ్ బాయ్ గా ఎస్ . అభిరామ్ , డిప్యూటీ హెడ్ గర్ల్ గా జి. ప్రదీప, కెప్టెన్స్ గా కె.రవి సత్యకుమార్ , కె. నాగ అభినవ్ , పి.వరుణ్ రోహిత్ , ఎం. రుద్ర ప్రసన్న, వైస్ కెప్టెన్స్ గా పి.రాజు, జి.సాయి దీక్షిత , జి.కావ్య, టి. మౌనిక లు విజయం సాధించగా వారందరినీ చిన్నారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ సాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపిల్ ప్లే స్కూల్‌లో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ స్వాతం త్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరుల త్యాగం మరు వలే నీదని మండపేట ఆపిల్ ప్లే స్కూల్ కరస్పాం డెంట్ బలుసు ప్రజ్ఞ పేర్కొన్నారు. మండపేట బ్యాంక్ కాలని లో వున్న ఆపిల్ ప్లే స్కూల్ లో గురువారం 78 వ భారత్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత స్కూల్ కరస్పాండెంట్ ప్రజ్ఞ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గన్ని రాజిత్, స్కూల్ వ్యవస్థాపకులు గన్ని రంగారావు(రంగా మాస్టర్), టీచర్స్ అనిత, లౌషిక, సుప్రియ, హారిక, దేవకుమారి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్డు రామకృష్ణ ఆద్వర్యంలో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** టిడిపి నాయకులు బొడ్డు రామకృష్ణ ఆద్వర్యంలో 23 వ వార్డు సైదల్లి పేటలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బొడ్డు రామకృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు జొన్నాపల్లి సూర్యారావు, ఎండి అల్తాఫ్, కడియాల వేంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ సమన్యాయం

# దేశ స్వాతంత్రం

**చైర్ పర్సన్ రాణి**



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశం లోని ప్రతి పౌరుడికి సమ న్యాయం అందజేసేది స్వాతంత్ర్యం అని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట మునిసి పాలిటీలో గురువారం జరిగిన 78 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిషనర్ బి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ రాణి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన గీతాలు ఆకట్టుకున్నాయి.జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, వైస్ చైర్మన్ లు వేగుళ్ళ నారయ్య బాబు, పిల్లి గణేష్, టిడిపి,వైసిపి కౌన్సిలర్, మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయం అడ్మిన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.ం

## బిజెపి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య

# దినోత్సవ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండపేటలో వేడుకలు నిర్వహించారు. పట్టణ బిజెపి అధ్యక్షులు మద్దుల సుబ్బారావు ఆధ్వర్యంలో 98 వ పోలింగ్ కేంద్రం లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించారు. జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసారు. ఎందరో మహానుభావులు దేశభక్తితో,అమరవీరుల పోరాట పలితమే ఈనాడు ఇంత ఘనంగా ప్రతి భారతీయుడు పండుగ చేసుకొంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వల్లభనేని రవీంద్రబాబు, బిజెపి జిల్లా కన్వీనర్ గొడవర్తి రామచంద్రరావు, బిజెపి ఐటిసెల్ నాళం ఫణిప్రకాష్,గుబ్బల గోవిందరాజు, చందక సత్యనారాయణ, భాస్కరరాజు,యువమోర్చ పాలిక రవణ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు.

# ఘనంగా ఆదిరెడ్డి అప్పారావు పుట్టిన రోజు వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు, అభిమానులు,కూటమి శ్రేణులు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పుట్టినరోజు వేడుకలు తిలక్ రోడ్డులో ని వారి నివాసం వద్ద ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రముఖులు, ఆయన అభిమానులు తిలక్ రోడ్డులోని ఆయన నివాసానికి చేరుకుని ఆదిరెడ్డి అప్పారావుకు శాలువాలు వేసి, పుష్పగుచ్ఛాలు అందచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్ఛార్జ్ అత్తి సత్యనారాయణ తదితరులతో కలిసి భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజునే తాను జన్మించడం తన అదృష్టమన్నారు. ఇంతమంది అభిమానం తనకు దక్కడం దేవుడి దయన్నారు. కాగా అశేషంగా ప్రముఖులు,కూటమి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,మహిళలు చేరుకోవడం తో తిలక్ రోడ్డులోని ఆదిరెడ్డి నివాసం సందడిగా మారింది.

## ఘనంగా గణేష్ చౌక్ రైతుబజార్‌లో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆవిష్కరణ**

**170 మంది ప్రభుత్వ వసతిగృహం విద్యార్థినులకు పెన్నులు,పెన్సిళ్ళు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం గణేష్ చౌక్ రైతుబజార్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఎస్టేట్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలం దేశ స్వాతంత్ర్యం అని, స్వాతంత్ర్యం వచ్చిన ఈ 78 ఏళ్ళలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుస్తోందని అన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులు 170 మందికి ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ స్వయంగా పెన్నులు పెన్సిళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతుబజార్ రైతులు,వ్యాపారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్యాపురం బ్యాంకులో

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్మన్ చల్లా శంకరరావు**

**ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందిస్తామని వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్‌న్యూస్ :** గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో గురువారం దేశ 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బ్యాంకు చైర్మన్ చల్లా శంకరరావు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మన దేశం త్వరితగతిన అభివృద్ధి సాధించిం దని, అదే బాటలో సహకార బ్యాంకులు కూడా ఉత్తమ సేవలు అందించడం ద్వారా దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.తమ బ్యాంకు ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా తమ పాలకవర్గం చర్యలు చేపట్టిందని, ప్రజల సొంత ఇంటికల నెరవేర్చేందుకు తక్కువ వడ్డీకి రుణాలు మంజూరు చేస్తున్నట్లు శంకరరావు చెప్పారు. అలాగే బంగారు ఆభరణాలపై తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ పోలాకి పరమేశ్,డైరెక్టర్లు కప్పల సూర్యప్రకాశరావు, పడాల శ్రీనివాస్,పిల్లి శ్యామ్ కుమార్,యర్రమోతు ధర్మరాజు,బుడ్డిగ రవి కొండలరావు, యాళ్ళ వెంకట్రావు,ముగిది శ్రీనివాసరావు (కాపు), యెనుముల రంగబాబు,సింగంపల్లి వెంకట రామకృష్ణ,నీలపాల సూర్య సత్యనారాయణ, బ్యాంకు సెక్రటరీ (ఎఫ్.ఎ.సి)తాడేలా శ్రీనివాసరావు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## భవననిర్మాణ కార్మికుల సమస్యలపై

# ప్రభుత్వాలు దృష్టిపెట్టాలి

**మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు.. ప్రతిభ తాపీ మేస్త్రుల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో**

**78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కార్మికులకు 300మందికి దుప్పట్లు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మాజీ కార్పొరేటర్ అజరపు వాసు పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా రాజమండ్రి రాజా థియేటర్ వద్ద ప్రతిభ తాపీ మేస్త్రుల భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ అజర్ప వాసు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందరూ త్యాగజనులు త్యాగఫలుతంగా ఆగస్టు 15వ తేదీన మనకు స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షులు మేడికొండ శాంతి రాజు, వైస్ ప్రెసిడెంట్ అనకపల్లి అప్పారావు సెక్రటరి దూలి కృష్ణ, జాయింట్ సెక్రెటరి కిరన్,క్యాష్యర్ మేడిశెట్టి నారాయణరావు, సలహాదారుడు పప్పు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ ఎంపీ కార్యాలయంలో ఘనంగా

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని పాలన సాగించాలి**
**మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. రాజమహేంద్రవరం, మార్గాన్ని ఎస్టేట్లోని ఎంపీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ అందరూ త్యాగదనుల త్యాగ ఫలితంగా దేశానికి స్వతంత్ర సిద్ధించిందని అన్నారు. భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచ దేశాలకు ఆదర్శమని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు సమిష్టిగా నిలబడి దేశ సార్వభౌమత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. రాజకీయ నాయకులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని మోసపూరితమైన వాగ్దానాలు ఇచ్చి అవి అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం తగదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రెల్లి కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రెల్లికులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం తాడితోట రెల్లి పేటలో బంగారు నాగేశ్వ రరావు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెల్లి కులాలకు ఎస్సీ రిజర్వేషన్లు అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరారు. విద్య వైద్యం ఉద్యోగ అవకాశాలలో అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెల్లి కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలాపు వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు బంగారు పెద్ద బాబు, జిల్లా అధ్యక్షులు యర్రంశెట్టి రాజకుమార్, నగర గౌరవ అధ్యక్షులు బంగారు సత్యం అప్పారావు, నగర గౌరవ సలహాదారు ముత్యాల మురళీకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బంగారు తాతారావు, వడ్డాది సింహాచలం, నగర అధ్యక్షులు ముత్యాల సింహాచలం ( పెదబాబు) ,నగర ప్రధాన కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు, నగర ఉపాధ్యక్షులు నీలాపు సత్యనారాయణ, ముత్యాల నందకిషోర్, సోమదుల యేసు, కిలారి నాగేంద్ర, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పొట్నూరి శివశంకర్, కారింగి వీర్రాజు, సహాయ కార్యదర్శి ముత్యాల దుర్గాప్రసాద్,మీసాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

### విమానాశ్రయంలో పవన్‌కు

# బత్తుల ఘన స్వాగతం



**కోరుకొండ విశ్వంవాయిస్ న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణదల పవన్ కళ్యాణ్ కు మధురపూడి విమానాశ్రయంలో బత్తుల ఘన స్వాగతం పలికారు. గురువారం పవన్ కాకినాడ జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి మధురపూడి విమానాశ్రయానికి విచ్చేశారు. రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పవన్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసే ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పవన్ కాకినాడ బయల్దేరి వెళ్లారు.

### ఘనంగా కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో

# ఆదిరెడ్డి జన్మదిన వేడుకలు

**300 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మూడో వార్డుల్లోని సుబ్బారావుపేటలో శెట్టి బలిజ సాధికార కమిటీ అధికార ప్రతినిధి కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముందుగా మాజీ ఎమ్మెల్సీ అదిరెడ్డి అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆదిరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది మహిళలకు మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్సీ అప్పారావు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగ ఫలితంగా స్వతంత్రం సిద్ధించిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, అహ్మద్ ఉన్నిసా సాయి లక్ష్మి , వారాల కృష్ణవేణి, బెజవాడ రమేష్, బొమ్మనమైన అంజి, బెజవాడ నరసింహులు, బోయిన రాము, వారాల అయ్యప్ప, బెజవాడ రమాదేవి, వారాల పుల్లమ్మ, బోయిన శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే వేగుళ్లకు సత్కారం




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్:** నాల్గవసారి ఎమ్మెల్యేగా గెలిచిన సంధర్బంగా మండపేట విశ్వబ్రాహ్మ ణులు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావును ఘనంగా సత్క రించారు. మండపేట తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే వేగుళ్ళను దుశ్శాలువాతో సత్కరించి, పుస్తకాలు, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి అధ్యక్షులు మల్లిపూడి గణేశ్వరరావు, శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వరస్వామి దేవస్థానం కమిటీ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పట్నాల శ్రీనివాసు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జె.సి ప్రసాద్, కామాక్షి ఆలయ అధ్యక్షులు త్రిపురారి మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులు పొన్నాడ ప్రభాకరరావు, సెక్రటరి అత్తిలి సత్యనారాయణ, కార్యదర్శి గొల్తి శ్రీనివాసు, వేముల శ్రీరామమూర్తి, కార్పెంటరీ అధ్యక్షులు గోడి సుబ్రహ్మణ్యం, టి.ఎన్.మూర్తి, తాలాబత్తుల ప్రభాకరరావు, నెల్లిపూడి సత్యనారాయణ, కోటిపల్లి రాంబాబు, గానుగుల సూర్యనారాయణ, తదితర్లు పాల్గొన్నారు.

### ఘనంగా కల్కి సినిమా

# 50 రోజుల పండుగ వేడుక

*కేక్ కట్ చేసిన రెబల్ స్టార్ ప్రభాస్ డ్కె హార్ట్ ఫ్యాన్స్*
*అశోక థియేటర్ సిబ్బందికి గిఫ్ట్ లు పంపిణీ*
*100వ రోజున భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు*
*సిటీ ప్రభాస్ ఫ్యాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దేవీప్రసాద్*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కల్కి సినిమా 1200 కోట్లు గ్రాస్ కలెక్షన్స్ సాదించి 50 రోజులు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురష్కరించుకుని రాజమండ్రి సిటీ ప్రభాస్ ఫ్యాన్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డి మురళీకృష్ణ, రాజమండ్రి సిటీ ప్రెసిడెంట్ వై దేవి ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక అశోక థియేటర్ ఆవరణలో ప్రేక్షకులు, ప్రభాస్ అభిమానులు, థియేటర్ యాజమాన్యం సమక్షంలో ఈ వేడుకలు జరగ్గా అధ్యక్షులు వై దేవీ ప్రసాద్ తదితరులు కేక్ కట్ చేశారు. అనంతరం థియేటర్ సిబ్బంది తదితరులకు గిఫ్టలను పంపిణీ చేశారు. అనంతరం వై దేవీ ప్రసాద్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో 1200 కోట్ల గ్రాస్ కలెక్షన్ సాధించిన సినిమా ఏద్కెనా ఉందంటే అది కేవలం తమ అభిమాన హీరో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన కల్కి సినిమా మాత్రమేనని అన్నారు. 100 రోజు నాటికి గ్రాస్ కలెక్షన్ భారీగా పెరుగుతుందన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందిస్తున్న ప్రేక్షకులకు, ప్రభాస్ అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభాస్‌ను అందరూ ఒక నటుడిగా కాకుండా తమ కుటుంబ సభ్యుడిగా చూస్తారని, అదే రీతిలో ప్రభాస్ కూడా అందరితో కలిసిపోతారన్నారు. ఇటీవల కేరళలో సంభవించిన ప్రకృతి విళయానికి అక్కడి ప్రజలను ఆదుకునేందుకు మొట్ట మొదటిగా స్పందించిన వ్యక్తి, 2 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం అంధించిన మహానుభావుడు తమ అభిమాన హీరో ప్రభాస్ మాత్రమేనని అన్నారు. కల్కి సినిమా 100 రోజులకు చేరుకున్నాక భారీ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపడతామని వై దేవీ ప్రసాద్ వెల్లడిరచారు. ఇంకా ప్రభాస్ అభిమానులు పవన్ కుమార్, దిలిక్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ అభిమానులు గోపాల్, రెబెల్ శ్రీను,రెబెల్ రవి, నాని, శ్రీను, పవన్, యేసు, మహేష్, కోటి, శంకర్, దిలీప్, హరి,దుర్గ ప్రసాద్, నాని, రెబెల్ రెడ్డి, భారీ సంఖ్యలో ప్రభాస్ అభిమానులు పాల్గొన్నారు.

# త్యాగధనులు, మహనీయుల ఆశయాల బాటలో పయనిద్దాం

**దేశాభివృద్ధికి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవుదాం.. వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు**
**రాజమహేంద్రవరం పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడిన ప్రభుత్వం**
**వేడుకలలో జాతీయ పతాకావిష్కరణ లో మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి ప్రశాంతి,శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య,జిల్లా అధికారులు**









**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎందరో మహనీయులు, దేశ భక్తులు తమ వీరోచిత పోరాటాలు, నిస్వార్థ త్యాగాలతో స్వేచ్ఛాభారతావ నిని మనకు అందించారని, వారందరి త్యాగాలను స్మరించుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ వారికి అంజలి ఘటించారు. వారి ఆశయాల బాటలో కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా దేశాభివృద్ధికి, రాష్ట్ర సర్వతోముఖా భివృద్ధికి పునరంకితమవుదామని ఆయన పిలుపు నిచ్చారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్ట్స్ కాలేజి లో గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఎస్పీ డి నరసింహ కిషోర్ లు స్వాగతం పలికారు. ఈసందర్భం గా జాతీయ పతాకాన్ని మంత్రి దుర్గేష్ ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ ప్రజలందరికీ హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పరిపాలనాధక్షుడు, విజన్ 2047 మార్గనిర్దేశకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తోందన్నారు. . దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపేందుకు కృషి చేస్తున్నాం. స్వాతంత్రోద్యమంలో తూర్పు గోదావరి జిల్లా నుండి ఎందరో ప్రముఖులు చురుకుగా పాల్గొన్నారని ఆయన గుర్తుచేస్తూ, అటువంటి వారిని స్ఫూర్తిగా "ఆజాది కా అమృత మహోత్సవ్"ను పురస్కరించుకొని జిల్లాలో ఆగస్టు 9 నుంచి ఈ రోజు వరకు స్వాతంత్ర్య స్ఫూర్తినిచ్చే అనేక కార్యక్రమాలను నిర్వహించుకున్నామని, హర్ ఘర్ తిరంగా వంటి విన్నూత్న కార్యక్రమాలతో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేలా వాడవాడలా పలు కార్యక్రమాలను చేపట్టి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించామని ఆయన గుర్తుచేశారు. మహాత్మగాంధి కలలు కన్న గ్రామ స్వరాజ్య స్థాపన స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి నింపేలా మైనర్, మేజర్ పంచాయితీలకు 10 వేలు, 20 వేలు నిధులు ఖర్చుచేసి ఘనంగా వేడుకలను నిర్వహించు కుంటున్నామని గుర్తుచేశారు. ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అధిగమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేసే దిశలో సంక్షేమం, అభివృద్ధి సమపాళల్లో ప్రజలకు చేరువ చేద్దామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అర్హులకు అందించేందుకు కట్టుబడిఉన్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు 20 లక్షల వరకు ఉపాధి అవకాశాలు, 3 వేల రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి, పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కార్యక్రమం ద్వారా 15 వేల రూపాయలు ఆర్థిక తోడ్పాటు, ప్రతి ఏటా రైతుకు అన్నదాత పథకం ద్వారా రూ.20 వేలు ఆర్థిక సహాయం, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి పథకం క్రింద ప్రతి మహిళకు 1500 రూపాయలు ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాల అమలుకు కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను చేపట్టనున్నామన్నారు. సామాజిక భద్రత ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు హామీ మేరకు తొలి నెలలోనే 4 వేల రూపాయలు పెన్షన్ లబ్దిదారుల ఇంటివద్దనే తొలిరోజే 98 శాతం మందికి అందించామని, హామీ మేరకు ఏప్రిల్ నుంచి జూన్ వరకు వెయ్యి చొప్పున ఉన్న బకాయిలు 3 వేల రూపాయలతో కలిపి జూలై మాసంలో 7 వేల రూపాయలను లబ్దిదారులకు అందించామని మంత్రి దుర్గేష్ భావితరాలకు అందించే క్రమంలో మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టామని ఆయన తెలిపారు. చారిత్రాత్మక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన నగరంగా జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరాన్ని పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. సాంస్కృతిక రాజధానిగా రాష్ట్రంలోనే రాజమహేంద్రవరం విశిష్టమైన స్థానం కలిగి ఉంది. ఆదికవి నన్నయ్య, సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం, దుర్గాబాయ్ దేశ్ ముఖ్, ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, గరిమెళ్ళ సత్యనారాయణ వంటి మరెందరో స్వాతంత్ర్య సమరయోధులు, సాహితీ వేత్తలకు పురుటిగడ్డ ఈ ప్రాంతమని ఆయన ఉద్ఘాటించారు. రాజమహేంద్రవరంలో విద్యాభ్యాసం చేసిన మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 1904లో అతిపిన్న వయస్సులోనే మునిసిపల్ చైర్మన్ పనిచేసి తదుపరి రోజుల్లో రాష్ట్రానికి ప్రథమ ముఖ్యమంత్రి అయ్యారని, ధవళేశ్వరం బ్యారేజ్ సృష్టికర్త, ఉభయగోదావరి జిల్లాల ఆరాధ్యుడు సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడని, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు తిరుగాడిన ప్రదేశమిదని మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. మన జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే దిశలో మనందరి సమష్టి భాగస్వామ్యంతో అగ్రగామిగా నిలుపుదాం. 2027 గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణను అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నామని ఆయన తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలో ఇకో టూరిజం, కడియం నర్సరీలను ప్రత్యేక పర్యాటక ఆకర్షణ కేంద్రంగా అభివృద్ధికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" ద్వారా ప్రజాసమస్యలకు సత్వర పరిష్కారాన్ని అందించే దిశగా అడుగులు వేస్తున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను మరింత చేరువ చేయడానికి వీలుగా రాజమహేంద్రవరం కేంద్రంగా జిల్లా కలెక్టరు, ఎస్పీ, ఇతర అధికారులు జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ అడుగులు వేస్తున్నామని ఆయన చెబుతూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరి భాగస్వామ్యంతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తామన్నారు. అపార అనుభవం, పరిపాలనాధక్షత ప్రజలకు మేలు చేయాలనే సంకల్పం రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా విజన్ ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లుగా భావించి సంక్షేమ పాలన దిశగా అమరావతి రాజధానిగా పాలన సాగిస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈసందర్భంగా ఆయన ప్రస్తావించారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, జలవనరుల శాఖ, విద్యాశాఖ, రెవెన్యూ , వైద్య ఆరోగ్య, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, ఆర్ అండ్ బి, గృహనిర్మాణం, గ్రామీణ నీటి సరఫరా, పౌర సరఫరాలు, విద్యుత్, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయితీ రాజ్, మున్సిపల్, పరిశ్రమలు, శాంతి భద్రతలు, క్రీడలు, రాజామహేంద్రవరం నగరాభివృద్ధి, అలాగే డి ఆర్ డి ఏ, ఐసిడిఎస్, నైపుణ్యాభివృద్ధి తదితర రంగాల్లో అభివృద్ధిని మంత్రి దుర్గేష్ వివరించారు. అన్ని రంగాల్లో జిల్లాను ప్రగతి పథంలో ముందుకు సాగడానికి అందరి భాగస్వామ్యంతో అవరోధాలు అధిగమిస్తూ, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుతూనూ, వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా ముందడుగు వేద్దామని ఆయన పిలుపు నిచ్చారు.

### స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు అయినా

# వీరి బ్రతుకులు దుర్భరంగానే ఉన్నాయి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం వంగలపూడి గ్రామ పంచాయతీ ఆదోర్ చెరువు సమీపంలో ఏళ్ళు తరబడి నివసించే యానాది సామాజిక వర్గానికి చెందిన సుమారు 30 కుటుంబాల జీవితాలు నేటికీ దుర్భరంగానే ఉన్నాయని ఇండిగిమెల్లి సతీష్ ఆరోపించారు. ఈ సందర్భంగా విలేకరులతో సతీష్ మాట్లాడుతూ స్వాతంత్రం రావడంతో అణగారిన వర్గాల్లో వెలుగులు వచ్చాయనేది వీరిని చూస్తే అది ఎంతవరకూ సాధ్యమైందో వీరిని చూస్తే తెలుస్తుందని అన్నారు. వీరి నివాసాలు నేటికీ బురద మయంలోనే ఉన్నాయని, ఈ కుటుంబాల యజమానులకు చదువు లేకపోవడం వలన ఆధార్ కార్డు,రేషన్ కార్డు,క్యాస్ట్ సర్టిఫికెట్లు ఏ విధంగా చేయించుకోవాలో తెలియని పరిస్థితిలో వున్నారన్నారు. దాంతో ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని పథకాలను వీరు కోల్పోతున్నారని గతంలో ప్రవేశపెట్టిన పథకాలు వీరికి అంతంత మాత్రమే అందాయని నేటి ప్రభుత్వం చొరవ చేసి అమాయకులైన ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ఈ యానాదుల కుటుంబాలను ఆదుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సరైన విద్యుత్తు సదుపాయం లేక తాగడానికి మంచినీళ్ళ కుళాయిలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెక్కాడితేనే గానీ డొక్కాడని పరిస్థితి వీరిదని పని దొరకకపోతే ఆరోజు పస్తుతోనే పడుకునే పరిస్థితులు వీరికి నెలకొన్నాయని అన్నారు. పంచాయతీ వారు అందించే ట్రాక్టర్ వాటర్ ట్యాంకు ఇక్కడ ప్రజలు సరిపోవడం లేదని ఇక్కడ ఉన్న వారు ఆరోపిస్తున్నారని అన్నారు. ఇక్కడ నివసించే వారికి తాగడానికి సరైనమంచి నీళ్లు లేక దోమలతో,పాములతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడ ప్రజల బాధలు వర్ణనాతీతమని నా వంతు సహకారంగా ఇక్కడ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని ఇండిగిమెల్లి సతీష్ విలేకరులకు తెలిపారు. నేను ఒక చిన్నపాటి ప్రైవేటు ఉద్యోగినని నాకు వచ్చిన జీతంలో పేదలకు సహాయాన్ని అందించడంలో నాకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని నా పాప ఎస్తేరు పేరున వీరి అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. మా సామాజిక వర్గ గ్రామ పెద్దలు సహాయ సహకారాలు నాకు అందడంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నానని అన్నారు. జిల్లా అధికారులు,జిల్లా కలెక్టర్,మండలం అధికారులు,ప్రభుత్వ నాయకులు తక్షణమే స్పందించి యానాదుల కుటుంబాల్లో మరింత వెలుగులు నింపడానికి ప్రభుత్వ సహకారంతో తగిన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని సతీష్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు వచ్చిన నాకు వీరి పరిస్థితిని చూసేసరికి మనసును కలిచి వేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండిగిమెల్లి శ్రీనివాసరావు,ముప్పిడి ప్రభాకర్ రావు,బొబ్బిలి రాజేష్,కొక్కిరిపాటి వెంకటకృష్ణ,ధారా నాగు,ముప్పిడి నాగరాజు,బొబ్బిలి వెంకటేష్,ఇండిగిమెల్లి బాలాజీ,అరుంధతి పేట యూత్,గ్రామ పెద్దలు,యానాధి సామాజిక వర్గానికి చెందిన పలు కుటుంబాల వారు పాల్గొన్నారు.

### ఘనంగా ఓడలరేవు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో

# 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం ఓడలరేవు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్,గ్రామ పంచాయతీ వద్ద,మూడు ప్రాథమిక పాఠశాలల్లో 78 వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు, ఘనంగా నిర్వహించారు.హై స్కూల్ హెచ్ఎంకెఎస్ఆర్ మూర్తి అధ్యక్షతన జిల్లా పరిషత్ హైస్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముందుగా జాతీయ నాయకులు, స్థల దాత విగ్రహాలను పూల మాలతో సత్కరించారు.ఎస్ ఎం సి చైర్మన్ జగతాని నారాయణ మూర్తి జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు త్రివర్ణ పతాకాల తో మార్చ్ ఫాస్ట్ చేసి ఆకర్షింప చేశారు.సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని దేశానికీ, గ్రామానికి ఆదర్శంగా నిలవాలని, ప్రతీ ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని, గ్రామ సర్పంచ్‌గా హై స్కూల్‌కి తన సహాయ సహకారలు ఎప్పుడు వుంటాయని తెలిపారు. మాజీ సర్పంచ్ కొల్లు విష్ణుమూర్తి మాట్లాడుతూ దేశానికి సేవ చేసే ఉద్యగాలలో స్థిరపడి గ్రామానికి, దేశానికీ, తల్లి తండ్రులకు గుర్తింపు తెచ్చిలా చదువుకోవాలని ఆశీర్వదించి, గ్రామ నాయకులు అందరూ పార్టీ లతో సంబంధం లేకుండా కలిసి మెలిసి ఉండి గ్రామానికి, హై స్కూల్ కి కావలసినవి అన్ని సాధించుకోవాలని ఆయన కోరారు.స్కూల్ హెచ్ ఎం మూర్తి మాట్లాడుతూ గతంలో కంటే ఈ సంవత్సరం విద్యార్థులు పెరుగారణి, మొన్న పదవ తరగతి లో 50 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 12 మంది విద్యార్థుల కు 500 పై బడి మార్కులు వచ్చాయని, ప్రభుత్వ స్కూల్ నుండి స్టేట్ థర్డ్ ఓడలరేవు జిల్లా పరిషత్ హై స్కూల్ రావడం చాలా గర్వం గా ఉందని సంతోషిస్తూ ఉపాధ్యాయులు అందరూ కలిసి పినపోతు ఈషితకు నగదుని బహుమతి గా అందజేశారు.కలిగితి సత్యనారాయణ మాట్లాడుతూ హై స్కూల్ గ్రౌండ్ అంతా వర్షాకాలం లో వర్షం వలన నీటి మునిగి విద్యార్థుల కు ఇబ్బంది కరంగా ఉంటుందని అలాంటి ఇబ్బంది లేకుండా చేసేందుకు ఒక ప్రణాళిక తయారు చేస్తే కలెక్టర్ కి, అధికారుల దృష్టి కి తీసుకెలితే పరిస్కారం దొరుకుతుందని కోరారు.అనంతరం సేవా దళం సభ్యులు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు మొదటి స్థానం విజేత కు 3000 రూపాయలు, మెడల్, షీల్డ్, సర్టిఫికెట్ , రెండవ స్థానం విజేతకి 2000 రూపాయలు,మెడల్, షీల్డ్, సర్టిఫికెట్, మూడవ స్థానం విజేత కి 1000 రూపాయలు, షీల్డ్, మెడల్, సర్టిఫికెట్,బహుమతులు గా సేవాదళం సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వరరావు, స్కూల్ హెచ్ ఎం కె ఎస్ ఆర్ మూర్తి, ఎస్ ఎం సి చైర్మన్ జగతాని నారాయణ మూర్తి, వైస్ చైర్మన్ మందపాటి వెంకటలక్ష్మి, మాజీ సర్పంచ్ భర్త కొల్లు విష్ణు మూర్తి,మాజీ ఎస్ ఎం సి చైర్మన్ పి రామకృష్ణ, మాజీ సర్పంచ్ పెచెట్టి నరసింహ రాజు,మాజి ఎంపీటీసీ భర్త లెనిన్ బాబు, మందపాటి రామకృష్ణ, కలిగితి సత్యనారాయణ,సోమానీ రమణ, మందపాటి రామకృష్ణ, పి రామకృష్ణ, మల్లాడి భాను, వార్డు మెంబెర్స్, ఎస్ ఎం సి సభ్యులు, పలువురు కూటమి నాయకులు, వైస్సార్సీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సాధనలో కాంగ్రెస్ అవిరళ కృషి

### బాలేపల్లి మురళీధర్.. నగర్ కాంగ్రెస్ కార్యాలయం వద్ద ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ అవిరళ కృషి చేసిందని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి బాలేపల్లి మురళీధర్ పేర్కొన్నారు. స్థానిక కృష్ణనగర్ సిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. పిల్లలకు చాక్లెట్లు, స్వీట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల త్యాగాలు ఫలితంగా మనం స్వేచ్ఛవాయువులు పీల్చుకుంటున్నామన్నారు. మతాలు, వర్గాలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ముందుకు నడిపించిందన్నారు. అయితే నేటి పాలకులు దేశాన్ని మతాలుగా, కులాలుగా, వర్గాలుగా విభజించి పాలిస్తున్నారని మండి పడ్డారు. అందరికీ న్యాయం చేసేది కాంగ్రెస్ మాత్రమే అని, అంతా కృషిచేసి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ నాయకులు టికె విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి రక్షణ ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ముస్లిం, క్రైస్తవులను దేశం నుండి బయటకు



పంపించేయాలని చూస్తున్నారని, ఆ వర్గాలకు రక్షణ కల్పించేది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ తప్ప, దేశంలోని అన్ని పార్టీలు మత, కులతత్వ పార్టీలే అన్నారు రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయం అన్నారు. ఇద్దరు గుజరాతీలు దేశాన్ని అమ్మేస్తుంటే మరో ఇద్దరు గుజరాతీలు దేశాన్ని కొంటున్నారని, మిగిలిన రాష్ట్రాలు నష్టపోతున్నాయి అన్నారు. పిసిసి కార్యదర్శులు బెజవాడ రంగారావు, అబ్దుల్లాషరీఫ్ లు మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మోతా శారద, నగర మహిళా అధ్యక్షరాలు చామర్తి లీలావతి, కాంగ్రెస్ సీనియర్ వాయకులుచింతాడ వెంకటేశ్వర రావు, బత్తిన చంద్రరావు, షహెన్ షా, బండారు వెంకన్న, రాజు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ కచేరీ పాఠశాలలో ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక నాలుగో డివిజన్ రాజేంద్రనగర్ నందు గల ఎస్సీ కచేరి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ ఇందిర దేవి అధ్యక్షత వహించగా ఎస్ఎంసి చైర్మన్ దుర్గ, స్థానిక వార్డు టిడిపి ఇంచార్జ్,మాజీ కార్పొరేటర్ నక్కా చిట్టిబాబు మువ్వెన్నల జెండా ఎగుర వేసారు.ఈ సందర్భంగా అమెరికా పయోరియాకు చెందిన నిత్య అక్షర పోతుకూచి ఆర్థిక సహకారంతో పదివేల రూపాయల గల నోటు పుస్తకాలు, పెన్నులు,పెన్సిల్ లు,క్రియాన్స్ వగైరా అందించారు. ఈ కార్యక్రమంలో సీ రవిప్రసాద్, వార్డు నాయకులు బళ్ళా శ్రీనివాసరావు,కొండిశెట్టి రామకృష్ణ, గుత్తుల రమేష్,యాళ్ళ శ్రీనివాస్,బొట్టా వీరబాబు,అల్లంకి మణికంఠ, మహేంద్ర వర్మ,అల్లాడ శ్రీరాములు,దారా రాజు,మొతికి మురళీకృష్ణ,గూటాల సంజీవ్,వాసంశెట్టి



నాగేశ్వరరావు, నారిన శ్రీనివాస్,కంకిపాటి ఉమామహేశ్వరి,అల్లాడ లలిత, చోడిశెట్టి కనకదుర్గ, ఇమ్మంది ప్రసన్న, తుమ్మెద నాగమణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల త్యాగ ఫలం.. మన స్వాతంత్ర్యం

### శంఖవరంలో మొరాయించిన జాతీయ జెండా... మండపంలో సర్పంచ్ ను నెట్టేసి జెండా ఆవిష్కరణ... కత్తిపూడిలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు





**శంఖవరం, విశ్వంవాయిస్ :** 1947 ఆగష్టు 15 నుంచి నేటి వరకూ మన భారత దేశ ప్రజలు అనుభవిస్తూన్న ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహానుభావులైన దేశ భక్తుల త్యాగ ఫలం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఆ మహనీయుల త్యాగం మార్గంలో మనందరం శాంతి సామరస్యాలతో జీవించాలని ఆమె పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ఆవరణలో మండలాధీశుడు పర్వత రాజబాబు నేతృత్వంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఉదయం ఘనంగా నిర్వహించారు. భారత జాతిపిత మహాత్మా మోహన్ దాస్ కరంచంద్ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమ్ రావ్ రామ్ జీ చిత్రపటాలకు ఎమ్మెల్యే, మండలాధీశుడు, ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ పూల మాలలతో అలంకరించి, అరటి పండ్లు సమర్పించి, టెంకాయలను కొట్టి గాంధీ, అంబేద్కర్ లకు ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సత్యప్రభ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలను ఆలాపించారు. మిఠాయిలను పంచారు. అనంతరం సభికులను ఉద్దేశించి ఏకైక వక్తగాఎమ్మెల్యే సత్యప్రభ ప్రసంగించారు. దేశంలో శాంతి, భద్రతలను కాపాడ్డం మనందరి గురుతర బాధ్యత, మీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేసుకుంటున్నానని చెపుతూ ఎమ్మెల్యే తన ప్రసంగాన్ని ముగించారు.

**మొరాయించిన జాతీయ పతాకం :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కార్యక్రమం అంతా బాగానే జరుగుతూనే ఉందనుకుంటూ ... జాతీయ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రయత్నించగా మడిచి తాడుకు ముడి పెట్టిన జాతీయ పతాకం తాడు నుంచి విడివడడానికి మొరాయించింది. పతాకాన్ని ఎగుర వేసేందుకు ఎమ్మెల్యే ఎంత ప్రయత్నించినా అది సాధ్యం కాలేదు. జాతీయ పతాకం బాగా మాసిపోయి, చాలా కాలంగా నిలువ ఉండిపోయిన కారణంగా అది తన మెత్తదనాన్ని కోల్పోయి గట్టిపడిపోయింది. దీంతో తాడు నుంచి జాతీయ పతాకం విడువడ్డం కష్టం అయ్యింది. ఇది సభికులను ఒకింత అసహనానికి గురి చేసింది. దీంతో మళ్లీ సరి చేయడంతో జాతీయ పతాకం ఆవిష్కరణ సాధ్యం అయ్యింది.

**సర్పంచ్ ను తోసేసి పతాకావిష్కరణ :** కాగా మండలంలోని మండపం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడాన్ని కొందరు అడ్డగించారు. ఆయనతో గొడవకు దిగారు. పతాకాన్ని సర్పంచ్ ఆవిష్కరించకుండా ఆయన్ని పక్కకు తోసేసి పరిస్థితిని చేతిలోకి తీసుకుని అమర్యాదరంగా పతాకాన్ని ఆవిష్కరించేసి గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ ను అగౌరపరిచారు. ఆయన ప్రోటోకాల్ రాజ్యాంగబద్ద హక్కుకు భంగం కలిగించారు. ఉదయం 9 గంటలకు స్వాతంత్ర్య దినోత్సవ జెండాను ఆవిష్కరించ డానికి సిద్దపడుతూ వందేమాతరం గీతాన్ని ఆలాపిస్తూ ఉండగా, స్థానిక తెలుగదేశం పార్టీ కార్యకర్తలైన పోలం చిన్న, సుంకర వెంకటసూరి, నక్కా నాగేశ్వర్రావు, ఊటుకూరి బాబులు, ఊటుకూరి సూరిబాబు సహా సుమారు 70 మంది జన సమూహంతో వచ్చి నాపై, కార్యదర్శి కారుకొండ శ్రీనివాస్, మిగతా సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడి, పచ్చి బూతులు తిడుతూ, నన్నూ, కార్యదర్శిని త్రోసి వేసి పోలం చిన్నాతో పాటు మిగతా నలుగురు కలసి జెండా త్రాడును లాగివేసి జాతీయ జెండాను అవమానించారు. వీరు ఐదుగురి తోపాటు మిగతా వారు కూడా నన్ను, నాతో ఉన్న వారిని కొట్టి, త్రోసి వేసిన ఆ ఐదుగురు ప్రధాన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, జాతీయ జెండా ప్రతిష్టను కాపాడమని కోరుతూ అన్నవరం పోలీసులకు సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం ఫిర్యాదు చేశారు.

**కత్తిపూడి పారిశుధ్య కార్మికులకు దుస్తులు :** కత్తిపూడి పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ, పంచాయతీ గ్రేడ్ 1 కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి నూతన వస్త్రాలను అందించారు. ప్రతీ ఏటా ఈ కార్మికులను సన్మానిస్తున్న సంప్రదాయం ప్రకారం ఈ దఫా కూడా శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రమైన కాకినాడలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శంఖవరం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనకు జిల్లా స్థాయిలో తృతీయ బహుమతిని కలెక్టర్ షన్ మోహన్ షగిలి నుంచి అందుకున్నారు. శంఖవరం మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం.విజయ్ కుమార్ నేటి బదీలీ సందర్భంగా కార్యాలయం సిబ్బంది, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది, వెలుగు సిబ్బంది విజయ్ కుమార్ ను ఘనంగా సన్మానించి వీడుకోలు పలికారు.ం

# ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సిటీ ఆర్ట్స్ కళాశాలలో పంద్రాగస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీసుల గౌరవ వందనం అనంతరం జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సంస్కృతిక మరియు సినిమా టోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలకు సంబంధించి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం పట్ల ఉన్న నిబద్ధత గురించి మంత్రి కందుల దుర్గేష్ వివరించి జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఎందరో మహానుభావుల త్యాగఫలం అనే సందర్భాన్ని గుర్తు చేశారు. నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా చూపరులను ఆకర్శితులను చెసిన వారికి ప్రసాంశాపత్రాలు బహుకరించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ అనంతరం జాతీయ గీతాలతో అధికారుల్ని స్థానికుల్ని అలరించిన చిన్నారుల దగ్గరికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విముక్తి పొందిన రాష్ట్రంలో మంత్రిగా ప్రజలకు సేవ చేయడం గర్వకారణం అన్నారు.

# ఘనంగా 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**అంబాజీపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** అంబాజీపేట మండలంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అన్ని పంచాయతీలలో ప్రభుత్వ స్కూల్స్ , ప్రైవేట్ స్కూల్స్ కళాశాలలో విధిగా పంద్రాగస్టు వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ , జడ్పిటిసి జెండాను ఎగరవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జెండాను ఎగరవేశారు. అంబాజీపేట పోలీస్ స్టేషన్ జెండాను ఎగరవేశారు. అంబాజీపేట పిఎస్సీలో , ముక్కామల పిఎస్సి లో జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా పలువులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగఫలం అని అన్నారు. నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా చూపరులను ఆకర్శితులను చెసిన వారికి ప్రసాంశాపత్రాలు బహుకరించారు. మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జాతీయ గీతాలతో విద్యార్థులు ఆలపించారు. ఆయా కార్యక్రమాలలో ఎంపీడీవో సరోవర్ , ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు , జడ్పిటిసి బూడిద వరలక్ష్మి , మాచవరం గ్రామపంచాయతీ కార్యదర్శి జి వి కె కుమార్ , సర్పంచ్ శాంత కుమారి నాగబత్తుల సుబ్బారావు , కొర్లపాటి గోపి, కొర్లపాటి వెంకటేశ్వరరావు , పితాని త్రిమూర్తులు , గణపతి రాఘవులు, బొంతు పెదబాబు, అరిగెల బలరామ్మూర్తి , తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు , ఎంపీటీసీలు , వార్డ్ మెంబర్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### వివిధ జాతీయ నాయకుల వేషధారణతో అలరించిన

# సాయి తేజ విద్యార్థినీ విద్యార్థులు





**పి గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్:** 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పి గన్నవరం సాయి తేజ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు జాతీయనాయకుల వేషధారణతో అలరించారు ఈ కార్యక్రమానికి పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని జండా వందనం నిర్వహించి అందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ అన్నాబత్తుల అనుబాబు. శ్రీమతి వాణి. సిరిగినీడి వెంకటేశ్వరరావు. వాసంశెట్టి కుమార్ డొక్కా నాగబాబు సంస్థాన్ పెద్దిరాజు యర్రంశెట్టి సాయిబాబు. పప్పుల సాయిబాబు. షేక్ దొరబాబు. గుత్తుల పాల్గొన్నారు.

### పలు విద్యాసంస్థలు కార్యాలయాల్లో

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఎగరవేసిన పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డిసత్యనారాయణ**




**పి.గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పి గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ 78వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకుని పి గన్నవరం నియోజకవర్గ%$% నాలుగు మండలాలు పరిధిలో పలు విద్యాసంస్థలు, పంచాయతీలు ఆసుపత్రులు కార్యాలయాల్లో జాతీయపతాక జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా పి గన్నవరం సింగంశెట్టి ప్రభావతి ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి జండా వందనం చేశారు ఈ కార్యక్రమంలో ఈ గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈరోజు78 సంవత్సరాల స్వాతంత్ర ఫలాలను పొందుతున్నామంటే ఎందరో సమరయోధులు ఆత్మ బలిదానాల ఫలితంగా ఈరోజు భారతదేశంలో స్వేచ్ఛగా స్వాతంత్రంగా జీవిస్తున్నా మన్నారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోరాట సందరం పోరాట సమరయోధుల నిస్మరించు కుంటూ వారి త్యాగాలను కీర్తించుకుంటూ అందరూ పాలు పంచుకోవాలన్నారు విద్యార్థిని విద్యార్థులు మంచి నడవడికలతో బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు ఈ సందర్భంగా హైస్కూల్ స్థలదాత సింగంశెట్టి ప్రభావతిని ఎమ్మెల్యే దుస్సాలులతో సత్కరించారు ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో ప్రతిఘటన పరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన మెమొంటో అందజేసి ప్రశంసా పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో జనసేన ఉపాధ్యక్షులు చిరిగినీడి వెంకటేశ్వరావు. కార్యదర్శి వాసంశెట్టి కుమార్. డొక్కా నాగబాబు. గలిసెట్టి నాగలక్ష్మి శ్రీనివాస్. పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి ఎంపీటీసీలు పప్పుల సాయిబాబు.పులపర్తి వెంకటలక్ష్మి షేక్ దొరబాబు. దాసరి మౌనిక హై స్కూల్ ఎఎంసీ చైర్మన్ నల్ల దుర్గారావు డివివి ప్రసాద్ తాటికాయల శ్రీనివాస్ తాటికాయల వెంకటేష్ కోట రాజేంద్రప్రసాద్. గిడ్డి ఆనంద్ గుత్తుల రామకృష్ణ. అడ్డగల సిరి జ్యోతి. ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు

### అక్షర స్కూల్లో

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట గొల్ల పుంత లోని అక్షర స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండపేట టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జాతీయ జెండాను ఆవిష్కరించారు.విద్యార్థులు వందనం స్వీకరించారు. అక్షర స్కూల్ డైరెక్టర్స్ విజ్ఞాన్ రాంబాబు, బొప్పన బుజ్జి ల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణ తో విద్య ను అభ్యసించాలని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. ఏ ఎస్ ఐ చిన్నారావు మాట్లాడుతూ ముఖ్యం గా సెల్ ఎలక్ట్రానిక్ ప్రసారాల సాధనాలకు దూరం గా ఉండలని విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా విద్యార్థులు బైక్ డ్రైవింగులకు దూరం గా ఉండలని చెడు వ్యసనాలకు లోనూ కాకూడదని విద్యార్థులకు సూచించారు.

### కడియపులంక అమ్మాయికి

# బాలకృష్ణ వైద్య సహాయం



**కడియం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన అమ్మాయి అనారోగ్యానికి గురవడంతో ప్రముఖ సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వైద్య సహాయం అందించారు. వివరాల్లోకి వెళితే బుర్రిలంక జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న హర్షదీప్ మొక్కల కుండీల సంస్థలో మేనేజర్గా పనిచేస్తున్న రాజ్ కుమార్ పాండే కుమార్తె ఇటీవల అనారోగ్యానికి గురైంది. ఈ విషయాన్ని జనసేన నాయకులు రత్నం అయ్యప్ప ద్వారా రాష్ట్ర పర్యాటక,సంస్కృతిక,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వద్దకు తీసుకెళ్లి సమస్యను వివరించారు. దుర్గేష్ స్పందించి బాలకృష్ణకు తెలియజేసి వైద్య సహాయం అందించాలని కోరారు. ఆయన వెంటనే స్పందించి హైదరాబాదు బసవతారకం క్యాన్సర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు సిఫార్సు చేశారు. అంతేకాదు మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టారు. స్వయంగా బాలకృష్ణ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు.

### దూరి రాజేష్ ను పరామర్శించి

# బిజెపి నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ఉపాధ్యక్షులు దూరి రాజేష్ కి ఆకస్మిక హార్ట్ స్ట్రోక్ వచ్చింది. ఈ సమాచారం అందిన వెంటనే డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనేపల్లి అయ్యాజీ వేమ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు బిజెపి పార్లమెంట్ జిల్లా కన్వీనర్ విళ్ళ సత్యనారాయణ కిమ్స్ హాస్పిటల్ లో పరామర్శించడం జరిగింది పరామర్శించిన వారిలో డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రోడ్డు, సేఫ్టీ ఎన్ జి ఓ డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ కన్వీనర్ (ఇంచార్జ్) అరిగెల వెంకట రామారావు బొంతు శివాజీ పునుగుపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### వంగలపూడి గ్రామంలో ఘనంగా

# 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామం అరుంధతిపేట మండల ప్రజా పరిషత్ ప్రైమరీ స్కూల్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ కొంచా అన్నపూర్ణ భాస్కరరావు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు గ్రామ పెద్దలు దేశ నాయకులు త్యాగాలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా స్కూలు ప్రధానోపాధ్యాయురాలు పసలపూడి జ్యోతిర్మయి మాట్లాడుతూ 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ఇండిగిమెల్లి సతీష్ వాటర్ బాటిల్స్,పెన్నులు,స్టేషనరీ బాక్సులు, ప్యాడ్స్ ,జామెంట్రీ బాక్సులు,స్వీట్స్,బుక్స్ ఉచితంగా అందజేశారని తెలిపారు. గ్రామ ప్రజలందరికీ,మండల విద్యాశాఖ అధికారికి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తునానని అన్నారు. స్వాతంత్ర దినోత్సవం కాంక్షను యువత,విద్యార్థులు,చిన్నారుల్లో రగిలించేలా ఘనంగా నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో దుద్దుపూడి వెంకట రామకృష్ణ, ఉపాధ్యాయురాలు నూలు పోలావతి,ఎస్ఎంసి చైర్మన్ చొప్పల కిన్నెర, ఎస్ఎంసి వైస్ చైర్మన్ ఇండిగిమెల్లి సురేఖ,కాండ్రేగుల ఫణి,కాండ్రేగుల పోసి రత్నం,గద్దే నాని,గద్దె రమేష్,కాజా బుల్లబ్బాయి,ఇండిగిమెల్లి శ్రీనివాసరావు, ముప్పిడి ప్రభాకర్ రావు,బొబ్బిలి రాజేష్,కొక్కిరిపాటి వెంకటకృష్ణ,ధారా నాగు,ముప్పిడి నాగరాజు,బొబ్బిలి వెంకటేష్ ఇండిగిమెల్లి బాలాజీ,అరుంధతి పేట యూత్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులు

# జీవితాలు విద్యార్థులకు నేర్పించాలి

**బీజేపీ రాష్ట్ర నాయకులు గెల్లా కేశవ**



**కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక కొవ్వూరు పట్నంలో ఒకటి, రెండవ వార్డులలో 78వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శ్రీరామ కాలనీలో అంగన్వాడి కేంద్రాలలో జాతీయ జెండాలను ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు గెల్లా కేశవ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ బొందాడ సూర్య నారాయణ ఎలిమెంటరీ స్కూలు సిబ్బంది, నాగిరెడ్డి నారాయణ ఆంజనేయులు గ్రామ పెద్దలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలవకాశం మాట్లాడుతూ పిల్లలకు పాఠాలు బోధించేటప్పుడు దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులు యొక్క జీవిత చరిత్రలను చెప్పే వారిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని వారికి కృషి చేయాలని ఆ విధంగా బోధించాలని చెప్పారు.

# అగ్ని ప్రమాదంలో లారీ,బైకు దగ్ధం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట బైపాస్ రోడ్డులో జరిగిన అగ్ని ప్రమాదం లో ఓ లారీ, మోటర్ సైకిల్ దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రాయవరం మండలం సోమేశ్వరానికి చెందిన అబిరెడ్డి సింహాచలం తన లారీ నీ మరమ్మత్తులు కోసం బైపాస్ రోడ్డు లోని ఓ షెడ్డుకు పెట్టారు. అక్కడ గ్యాస్ కటింగ్ పనులు జరుగుతుండగా మరో వైపు ఆయిల్ ట్యాంకర్ నుండి డీజిల్ ఆయిల్ లీక్ అవ్వడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. క్షణాల్లో మంటలు భారీగా వ్యాప్తి చెందడంతో స్థానికులు భీతావాహులయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఫైర్ అధికారులు రావడం కొంచెం ఆలస్యం అయ్యి వుంటే అప్పటికే నిండుగా వున్న డీజిల్ ట్యాంకర్ పేలి పెను ప్రమాదమే జరిగి వుండేదని స్థానికులు తెలిపారు. ప్రమాదంలో లారీ పక్కనే వుంచిన మరో మోటార్ సైకిల్ సైతం అగ్నికి ఆహుతైంది.

# సంఘ సేవకులకు సత్కారం



**అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి పతాకావిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో "ప్రత్యేక గ్రామసభ" నిర్వహించి దేశం కోసం సేవలు చేసినటువంటి వారికి సంఘ సేవకులకు, పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి అందులో మొదటి మరియు రెండు స్థానాల్లో నిలిచిన విజేతలకు బహుమతులను అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతి నిధులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు, వివిధ డిపార్ట్మెంట్కు సంబంధించిన ఉద్యోగులు అందరూ పాల్గొనడం జరిగింది.

### వీణాదేవి మల్లికార్జునరావులకు

# ఉత్తమ సేవ ప్రశంస పత్రాలు




**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్ర వరంలో ఆర్ట్స్ కాలేజ్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మాత్యులు కందుల దుర్గేష్, కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేసి, అభినందించారు. రాజమహేంద్ర వరంలో డిఎల్డివో గా విశిష్ట సేవలు అందించిన పి వీణదేవికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విశిష్ట సేవలు అందించిన బి కే మల్లికార్జునరావుకు ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విశిష్ట సేవా పత్రాలు అందుకున్న వారిని పలువురు అభినందించారు.

## దాత సహకారంతో పాఠశాలకు మైక్ సిస్టమ్ బహుకరణ




**మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** 78 వ స్వాతంత్రదినోత్సవం సందర్భంగా జి పి ఆర్ జి ఎస్.ఎన్.ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండపేటలో ఉన్న వేగుళ్ల వీర్రాజు మునిసిపల్ హైస్కూల్ కి మైక్ సిస్టమ్ బహుకరించారు. దాత చిట్టూరి వెంకట శ్రీధర్ సహకారంతో స్పీకర్, మైక్, ఆంప్లిఫిర్ అమదజేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ వ్యవస్థాపకులు జి వీ ఎస్ రమేష్ బాబు, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### అమర వీరుల త్యాగ ఫలితమే

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు**



**రావులపాలెం, విశ్వం వాయిస్ :** అమర వీరుల త్యాగ ఫలితమే నేడు ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని రిటైర్డ్ టీచర్ యస్.వీరారెడ్డి అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. అమరుల త్యాగాలను గుర్తుచేసుకోవాలని ఆయన అన్నారు. దేశం పట్ల బాధ్యతను గుర్తెరగాలని, ప్రతీ ఒక్కరూ తమ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహించాలని ఆయన అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆయన తన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోపెల్ల సత్యనారాయణ, పి.గోపాల కృష్ణమూర్తి,వీరభద్రరావు, శేషారెడ్డి,రిటైర్డ్ ఎంపీడీవో డి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### జీవిత బీమా సంస్థలో ఘనంగా

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక మోరంపూడి జీవిత బీమా సంస్థ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ మేనేజర్ కే సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాక వందనం చేశారు. ఈ సందర్భంగా జీవిత బీమా సంస్థ ఈ దేశ అభివృద్ధిలో, పాలసీదారుల కు అందిస్తున్న సేవలను వివరించారు. జీవిత బీమా సంస్థ లక్ష్యాలను అధిగమించి పాలసీలు చేసిన ప్రతినిధులను, విస్తరణ అధికారులను సంధ్యారాణి సత్కరించి జ్ఞాపికలు బహుకరించారు ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ పర్సనల్ మేనేజర్ కృష్ణ, ఓ.ఎస్ మేనేజర్ శెట్టి, రేఖ ,గీత , శ్రీనివాస్ ,డిఎస్పి, ప్రసాద్, తో పాటు ఏజెంట్లు డెవలప్మెంట్ ఆఫీసర్లతో , పలు యూనియన్లకు చెందిన నాయకులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com